పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 142 | శనివారం 7-3-2026 | పేజీలు 12 | వేల 5/-

# నిరాశ్రయుల్ని చేయం

## భూ నిర్వాసితులకు మంచి పరిహారం చెల్లించే బాధ్యత నాది

**అభివృద్ధి జరగాలంటే ఎవరిదో ఒకరి భూమి ఎంతో కొంత తీసుకోక తప్పని పరిస్థితి**

**భూమి పోయిన దుఃఖం ఎవరికైనా ఉంటుంది**

**మీరు మాకు శత్రువులు కాదు.. మిత్రులు**

**ఏం చేసినా అడ్డం పడతామంటున్న కేటీఆర్, ఆ అక్క చాలాసార్లు మంత్రి అయ్యారు**

**తన ప్రాంతం వారికోసం ఆలోచన చేయలేదు**

**ట్రంప్, ఎలాన్‌మస్క్ సంస్థలు రాబోతున్నాయి**

**కొత్వాల్‌గూడ ఎకో పార్కు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్ సిటీ, మార్చి6 మీడియా టుడే

రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నా.. రేడియల్ రోడ్డు వేయలన్నా.. బుల్లెట్ రైలు తీసుకురావాలన్నా.. ఎవరిదో ఒకరిది, ఎంతో కొంత భూమి తీసుకోక తప్పదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎవరికైనా భూమి పోయిన దుఃఖం ఉంటుందని, కానీ.. మరో చోట భూమి కొనుక్కునేలా మంచి నష్టపరిహారం ఇచ్చే బాధ్యత తనదని చెప్పారు. "మిమ్మల్ని అనాథల్ని, నిరాశ్రయుల్ని చేయం. మీ ఆస్తి అక్కడ పోతే.. ఇంకో దగ్గర కొనేలా చేస్తాం. ఒకవేళ ఇల్లు పోయినా.. మీకు మంచి సౌకర్యాలు కల్పించి, మీకు మంచి నష్ట పరిహారం ఇచ్చి, మిమ్మల్ని కూర్చోబెట్టి మాట్లాడతాం. మీరు మాకు శత్రువులు కాదు. మంచి మిత్రులు" అని సీఎం భరోసా ఇచ్చారు. శుక్రవారం బుద్వేల్ లేఅవుట్‌తో కలిపే రేడియల్ రోడ్డు-2 ఇంటర్‌చేంజ్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కొత్వాల్‌గూడలో ఎకో పార్కును, అందులోని అతిపెద్ద పక్షిశాలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో అమెరికా, సింగపూర్, ఇంగ్లండ్‌కు, దేశంలో కశ్మీర్‌కు వెళ్లి మంచి మంచి సినిమాల షూటింగ్‌లు చేస్తారని తెలుసుకుంటామని, కానీ.. హైదరాబాద్, రంగారెడ్డిల కంటే మంచి నగరం, సుందరమైన నగరం ప్రపంచంలోనే లేదని అన్నారు. మంచి ప్రభుత్వం, మంచి మంత్రులుంటే హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయిలో పోటీపడే నగరంగా అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు.

**ప్రపంచంలోనే అందమైన నగరం..**

హైదరాబాద్ గొప్ప చారిత్రక నగరమే కాకుండా.. ప్రపంచంలో అందమైన నగరమని సీఎం రేవంత్ అన్నారు. కానీ, ఆక్రమణలకు గురై ప్రభుత్వాల నిర్లక్ష్యానికి లోనై నేడు నగరమంతా చెత్త నిండిపోయిందన్నారు. చెత్త ఎత్తేవాళ్లు లేరనే స్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత గొప్ప నగరమైనా, ఎన్ని కోట్లు ఖర్చు చేసి ఇటాలియన్ మార్బుల్ వేసుకున్నా.. ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోకపోతే మట్టికొట్టుకుపోతుందని అన్నారు. "మన నగరాన్ని మంచిగా చేసుకుందామంటే కొంతమంది అట్లెట్ల అయితది? మేము చేయలేదు.. నువ్వెట్ల చేస్తవు? అంటున్నారు. నువ్వు నీ సొంతానికి జన్వాడలో ఫామ్‌హౌస్ కట్టుకున్నావు. ఇంకొకాయన మొయినాబాద్‌లో కట్టుకున్నాడు. ఇలా మీ సొంతానికి పెద్ద పెద్ద బంగ్లాలు, ఫామ్‌హౌస్‌లు కట్టుకుంటే.. మాకేమీ అభ్యంతరం లేదు" అని సీఎం ఎద్దేవా చేశారు. ఆగర్భ శ్రీమంతులకు, ఫామ్‌హౌస్‌లలో ఉన్నోళ్లకు పేదోళ్ల గురించి తెలియదని, ఎవరినీ దగ్గరకు రానివ్వరని అన్నారు. పేదోళ్లు పిల్లల్ని తీసుకోని ఎక్కడికైనా పోవాలంటే ఆర్థిక స్థోమత లేదని, ఊరు విడిచి, దేశం విడిచి పోవడం సాధ్యమవుతుందా? అని ప్రశ్నించారు. అందుకే దేశ విదేశాల్లో ఉన్న వాటి కంటే అత్యున్నతమైనవి హైదరాబాద్‌లో ఉండేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు.

**బుల్లెట్ రైలు చూడాలంటే శంషాబాద్‌కు రావాల్సిందే**

'మూసీనది మొత్తం మురికితో నిండిపోయింది. ఊర్లలో నుంచి వచ్చిన పేదలు నగరంలో ఎక్కడా ఉండానికి వీలు లేక మూసీనదిలో దోమలకు, ఈగలకు అక్కడే ఉండి బతుకుతున్నారు" అని సీఎం రేవంత్ అన్నారు. వారిని అక్కడి నుంచి బయటకు తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. "ఐదేళ్లలో శంషాబాద్ పెద్ద జంక్షన్ అయ్యి బుల్లెట్ ట్రైన్ వస్తుంది.

# మంత్రి అడ్లూరితో భేటీ



స్టేట్ బ్యూరో మీడియా టుడే

తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసిన మీడియా టుడే జాతీయ పత్రిక,మీడియా టుడే టీవీ, చీ24 న్యూస్ సంస్థల చైర్మన్, మేనజింగ్ డైరెక్టర్, **AWJA** అల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. కోటేశ్వరరావు **(kkr)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమం, ట్రాన్స్‌జెండర్ల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందుబాటులో తీసుకొచ్చింది అని . అట్టి సంక్షేమ పథకాలు న్యాయంగా అందరికి చేరేలా కృషి చేస్తున్న మంత్రికి అభినందనలు తెలిపారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ కాలేజీ స్థాయి నుంచి ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 1996 నుండి 2001 వరకు ఏపీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పని చేసిన అనుభవంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కింది.



# భారత కుబేరుల్లో ముకేశ్ నం.1

న్యూఢిల్లీ: మీడియా టుడే



ఈ ఏడాదికి గాను హురున్ విడుదల చేసిన భారత కుబేరుల జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ అగ్రస్థానంలో కొనసాగారు. అంబానీ కుటుంబ సంపద గడిచిన ఏడాది కాలంలో 9 శాతం పెరిగి రూ.9.8 లక్షల కోట్లకు పెరిగిందని హురున్ రిపోర్టు వెల్లడించింది. భారత్‌తో పాటు ఆసియా సంపన్నుడు కూడా ముకేశే. ప్రపంచ రిచ్ లిస్ట్‌లో మాత్రం 17వ స్థానంలో ఉన్నారు. కాగా, భారత జాబితాలో రూ.7.5 లక్షల కోట్ల ఆస్తితో గౌతమ్ అదానీ ఫ్యామిలీ, రూ.3.2 లక్షల కోట్ల నెట్‌వర్త్‌తో హెచ్‌సీఎల్ టెక్ చైర్మన్ రోష్నీ నాడార్ కుటుంబం వరుసగా 2,3 స్థానాల్లో నిలిచారు. రోష్నీ నాడార్ మన టాప్-10 బిలియనీర్లలోని ఏకైక మహిళ కూడా. అయితే, గడిచిన ఏడాది కాలంలో అదానీ ఆస్తి 14 శాతం, నాడార్ సంపద 10 శాతం తగ్గింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన సైరస్ పూనావాలా (రూ.3 లక్షల కోట్లు), ఆదిత్య బిర్లా గ్రూప్ అధిపతి కుమార మంగళం బిర్లా (రూ.2.5 లక్షల కోట్లు) వరుసగా 4,5 స్థానాల్లో ఉన్నారు. సన్‌ఫార్మాకు చెందిన దిలీప్ సంఘ్వీ, విప్రో వ్యవస్థాపకులు అజీమ్ ప్రేమ్‌జీ, నీరజ్ బజాజ్ కుటుంబం, అశోక్ హిందుజా ఫ్యామిలీ, డీమార్ట్ వ్యవస్థాపకులు రాధాకిషన్ దమానీ వరుసగా 6 నుంచి 10 వరకు స్థానాలను దక్కించుకున్నారు. జూఈ ఏడాది భారత్‌లోని మొత్తం బిలియనీర్ల సంఖ్య 308కు చేరుకుంది. 2025 జాబితాతో పోలిస్తే 24 మంది పెరిగారు. వీరి మొత్తం సంపద వార్షిక ప్రాతిపదికన 10 శాతం పెరిగి రూ.112.6 లక్షల కోట్లకు చేరుకుంది.

# వందలోపు ఇద్దరు

**సివిల్స్‌లో ఏపీకి చెందిన జీను శ్రీజశ్వంత్‌చంద్రకు 23వ ర్యాంకు**

**రాజస్థాన్‌కు చెందిన అనూజ్ అగ్నిహోత్రికి జాతీయస్థాయిలో ఫస్ట్‌ర్యాంకు**

**రెండోస్థానంలో తమిళనాడుకు చెందిన రాజేశ్వరి**

స్టేట్ బ్యూరో మీడియా టుడే



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) శుక్రవారం విడుదల చేసిన సివిల్ సర్వీసెస్-2025 ఫలితాల్లో తెలుగు తేజాలు మెరిశారు. టాప్-100 లోపు ర్యాంకుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఇద్దరు చోటు దక్కించుకోగా.. ఓవరాల్ ఫలితాల్లో 40 మందికి పైగా మంచి ర్యాంకులను సొంతం చేసుకున్నారు. ఏపీలో కాకినాడకు చెందిన జీను శ్రీజశ్వంత్‌చంద్ర 23వ ర్యాంకులో నిలవగా, తెలంగాణలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరుకు చెందిన గూడెల్లి సృజన 55వ ర్యాంకును సాధించారు. వీరిద్దరూ ప్రస్తుతం హైదరాబాద్‌లో పోలీసు శిక్షణలో ఉండటం గమనార్హం. శ్రీజశ్వంత్‌చంద్ర ఐపీఎస్ శిక్షణలో ఉండగా, సృజన డీఎస్పీకి ఎంపికై శిక్షణ తీసుకుంటున్నారు. హనుమకొండ జిల్లా కాజీపేటకు చెందిన అట్లా అరుణ్‌తేజ్ 123వ ర్యాంకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందుకు చెందిన బానోత్ లక్ష్మీరచన 178వ ర్యాంకు సాధించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ సివిల్స్ అభయహస్తం పథకం కింద సహకారం అందుకున్న 20 మంది అభ్యర్థులు సత్తా చాటారు. విజేతలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. కాగా, యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయస్థాయిలో ఫస్ట్‌ర్యాంకును రాజస్థాన్‌కు చెందిన అనూజ్ అగ్నిహోత్రి కైవసం చేసుకున్నారు. జోధ్‌పూర్ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన అనూజ్.. మెడికల్ సైన్స్ ఆప్షనల్ సబ్జెక్టుతో సివిల్స్‌లో అగ్రస్థానాన్ని కొల్లగొట్టారు. తమిళనాడుకు చెందిన రాజేశ్వరి సువే రెండో ర్యాంకు సాధించారు. చెన్నైలోని అన్నా యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ష?ట్రనిక్స్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఈమె సివిల్స్‌లో సోషియాలజీని ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంచుకున్నారు. టాప్ 25 మంది ర్యాంకర్లలో 11 మంది మహిళలు, 14 మంది పురుషులు ఉన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద సింగరేణి సంస్థ నిధులతో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకాన్ని రెండేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తోంది. పేద విద్యార్థులు యూపీఎస్సీ సివిల్స్‌లో ప్రిలిమ్స్‌కు ఉత్తీర్ణులై.. మెయిన్స్‌కు అర్హత సాధిస్తే ఈ పథకం కింద రూ.లక్ష, మెయిన్స్‌లో ఉత్తీర్ణులై... ఇంటర్వ్యూకు అర్హత సాధిస్తే మరో రూ.లక్ష సహాయంగా అందజేస్తున్నారు. ఈ దఫా సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన 202 మంది అభ్యర్థులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఇందులో 51 మంది ఇంటర్వ్యూకు సెలెక్ట్ కాగా... వీరిలో 20 మంది తుది ఫలితాల్లో మంచి ర్యాంకులతో విజయం సాధించారు. మరోవైపు, తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు కూడా ఫలితాల్లో ప్రతిభను చాటారు. వరంగల్ జిల్లాకు చెందిన ఎ.ఆశిష్ జాతీయ స్థాయిలో 676 ర్యాంకు సాధించగా... ములుగు జిల్లాకు చెందిన డి.ప్రవీణ్‌కుమార్ 793 ర్యాంకు సాధించారు. వీరికి ఐపీఎస్ వచ్చే అవకాశం ఉంది. వీరికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. యూపీఎస్సీ మొత్తం 1087 ఖాళీల భర్తీలకుగాను నోటిఫికేషన్ విడుదల చేయగా 958 మంది అర్హత సాధించారు. వీరిలో 659 మంది పురుషులు, 299 మంది మహిళలు ఉన్నారు. జనరల్ క్యాటగిరీ నుంచి 317, ఈడబ్ల్యూఎస్ నుంచి 104, ఓబీసీ నుంచి 306, ఎస్సీ నుంచి 158, ఎస్టీ క్యాటగిరీ నుంచి 73 మంది ఎంపికయ్యారు.

# వెంకన్నకు క్షమాపణ చెప్పరా?

**ఏసు ప్రభువుకు అపచారం జరిగిందంటే చెప్పావే!**

**శ్రీవారికి అపచారం చేస్తే సమాధానమేదీ?**

**అన్నీ తెలిసే లడ్డూను కల్తీ చేశారు**

**అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి, మార్చి 6 మీడియా టుడే

"తిరుమల లడ్డూ వ్యవహారంపై ఎన్‌డీడీబీ నివేదిక తర్వాత.. వెంకటేశ్వరస్వామికి అపచారం చేశారని, వెంటనే చర్యలు తీసుకోవాలని దేశంలో పూజారులు, హిందూ మతపెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఆ పార్టీ(వైసీపీ) ఇప్పటికీ జరిగిన తప్పును గుర్తించి వాస్తవికతలోకి రాలేదు. ఏసు ప్రభువుకు అపచారం జరిగితే.. క్షమించు ప్రభువా అని జగన్ వేడుకున్న వార్తను సాక్షి ప్రచురించింది. మరి.. వెంకటేశ్వరస్వామికి చేసిన అపచారంపై అదే జగన్ ఎందుకు క్షమాపణలు చెప్పరు?" అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. శుక్రవారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదానికి ముందు ఆయన పలు అంశాలపై మా ట్లాడారు. తిరుమల లడ్డూ అంశాన్ని ప్రస్తావిస్తూ.. వైసీపీ అధినేత జగన్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రతను దెబ్బ తీసేందుకు వా ళ్లు చేస్తున్న కుట్ర ఇంకా కొనసాగుతూనే ఉందని అన్నారు. "రాబోయే రోజుల్లో వెంకటేశ్వరస్వామి పవిత్రతను, ప్రభావాన్ని తగ్గించగలమని వారనుకుంటున్నారు. ఏపీలో దేవాలయాలకు వెళ్లే ప్రజల సంఖ్య 50-70శాతం మేర పెరిగింది. వారెన్ని కుట్రలు చేసినా శ్రీవారిని ఏమీ చేయలేరు. దేవుడిని అపవిత్రం చేసిన వారి గురించి ప్రజలే చూసుకుంటారు" అని అన్నారు. గతంలో రాజశేఖరరెడ్డి హయాంలో తిరుమలకు రెం డు కొండలే అని జీఓలు ఇస్తే తాను పోరాడానని, రెం డేళ్ల తర్వాత తన పోరాటానికి దిగొచ్చి వెంకటేశ్వరస్వామికి ఏడు కొండలు అని జీఓ ఇచ్చారని గుర్తుచేశారు. జగన్ పర్యటనలో రప్పా రప్పా అంటూ హడావుడి చేయడం ఏమిటని సీఎం ప్రశ్నించారు. "జగన్ ప్రొద్దుటూరుకు వెళ్తే రప్పా రప్పా అంటూ ప్లకార్డులు ప్రదర్శించారని పత్రికల్లో వార్తలు వచ్చాయి. పోయింది పెళ్లికి.. అక్కడ రప్పా రప్పా ఏమిటి? ఆయన పెళ్లికి వెళ్లినా, చావుకు పోయినా ఒక్కటే మంత్రం రప్పా రప్పా. ఇదేందో నాకు అర్థం కావడం లేదు. ఆయనకు సెక్యూరిటీ ఇవ్వలేదంటున్నారు. డ్యూటీకి వెళ్లిన ఎస్ఐ, ఏఎ?సఐలు స్ట్రెచర్‌పై వచ్చారు. దీన్నిబట్టి అక్కడ ఏం జరిగిందో ఊహించండి. జగన్ డ్రగ్స్, గంజాయిల గురించి మాట్లాడరు. గంజాయి, బ్లేడ్‌బ్యాచ్‌లను వెంటేసుకొని తిరుగుతారు. పొట్టేలు రక్తంతో కటౌట్‌లకు రక్తాభిషేకం చేయడం నా జీవితంలో చూడలేదు. కానీ జగన్ పర్యటనల్లో ఇదే జరుగుతోంది. పోస్టుమార్టానికి కారకులు అయిన వారు పోస్టుమార్టానికే పోతారన్నది నా ప్రగాఢ విశ్వాసం. జగన్ ఎక్కడికి వెళ్లినా విధ్వంస యాత్రలు చేస్తూ, టైర్ల కింద మనుషులను తొక్కేసి, ఆ నిందను ప్రభుత్వంపై వేస్తున్నారు. ఎక్కడివో పంటలు తీసుకొచ్చి రోడ్లపై వేసి ధర లేదని తొక్కించడం.. చావు లు, పెళ్లిళ్లకు వెళ్లినప్పుడు బలప్రదర్శనలు చేస్తున్నారు. అంబులెన్స్‌లకూ దారివ్వడం లేదు" అని అన్నారు.

**పెట్టుబడులు రాకుండా బెదిరింపులు**

"వైసీపీ అధికారంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ కోలుకోలేని విధంగా విధ్వంసానికి గురైంది. ఇప్పుడు ఆ పార్టీ ప్రతిపక్షంలో ఉండి కూడా పెట్టుబడులు రాకుండా అడ్డుపడుతోంది. ఏపీలో పెట్టుబడులు పెడితే .. మళ్లీ మేం వస్తాం, కేసులు పెడతాం అంటూ పీపీపీ ప్రాజెక్టుల్లోకి రానివ్వకుండా చూస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెను విధ్వంసం జరిగింది. మేం అధికారంలోకి వచ్చాక కూటమి పక్షాల సమన్వయంతో 20 నెలల్లో కష్టాలు, సమస్యలను అధిగమించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం. గత ప్రభుత్వంలో తహశీల్దార్ ఆఫీసు, ప్రా?థమిక ఆరోగ్య కేంద్రం, సర్క్యూట్ హౌజ్ వంటి ఆస్తులను తాకట్టు పెట్టి రుణాలు తీసుకొచ్చారు. మేం వచ్చాక రూ.43,298 కోట్ల అప్పులను రీ షెడ్యూల్ చేయించడంతో రూ.328 కోట్లు ఆదా అయ్యాయి. మరో లక్ష కోట్ల అప్పులు కూడా రీ షెడ్యూల్ చేయించేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనివల్ల రూ.1,658 కోట్ల వెసులుబాటొస్తుంది" అని చెప్పారు.

**పోలవరం, అమరావతి చకచకా**

"పోలవరం ప్రాజెక్టును వచ్చే గోదావరి పుష్కరాల నాటికి సిద్ధం చేస్తాం. వచ్చే జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. వచ్చే మూడేళ్లలో అమరావతి రాజధానికి ఓ రూపు వస్తుంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పనులు వేగంగా సాగుతున్నాయి. వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి ఎమ్మెల్యేలు, మంత్రుల నివాస సముదాయాలు సిద్ధం అవుతాయి. త్వరలో ఫ్యామిలీ కార్డు విధానం తీసుకొస్తాం. ప్రభుత్వాలు అందించే పథకాలన్నింటితో ఈ ఫ్యామిలీ కార్డును అనుసంధానిస్తాం" అని అన్నారు. "రాష్ట్రంలో 25 పాలసీలను తీసుకురావడం ద్వారా 20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. వీటివల్ల 23 లక్షల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్ల ఇప్పటికే 6.68 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చా యి. ఇందులో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయి. ప్రజలపై కొత్తగా ఎలాంటి విద్యుత్ చార్జీల భారం వేయం. వైసీపీ ప్రభుత్వం ట్రూఅప్ పేరిట వేసిన భా రాన్ని క్రమక్రమంగా తగ్గిస్తున్నాం" అని తెలిపారు.

**పారిశ్రామికవేత్తలుగా మహిళలు**

"ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా, ఎంఎ?సఎమ్ఈ నిర్వాహకులుగా తీర్చిదిద్దాం. ఈ మహిళా దినోత్సవం నాటికి ఈ టార్గెట్‌ను సాధించాం. వచ్చే మహిళా దినోత్సవం నాటికి ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. ఉగాదికి మూడు లక్షల గృహప్రవేశాలు చేయిస్తాం. నక్సలిజం కనుమరుగవుతోంది. కుటుంబాలను నాశనం చేసే ఫ్యాక్షనిజం కూడా పూర్తిగా నిర్మూలన చేయాల్సిన అవసరం ఉంది" అని చంద్రబాబు అన్నారు.

**ఎమ్మెల్యేలు జవాబుదారీగా ఉండాలి**

ఎన్డీయే పక్ష ఎమ్మెల్యేలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. నిబద్ధత, కఠోర శ్రమతో ప్రజల కోసం పనిచేయాలని కోరారు. తమ చర్యలతో ఎన్డీయే కూటమికి, పార్టీలకు, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని సూటిగా, స్పష్టంగా చెప్పారు. ఇటీవలి కాలంలో కొందరు ఎమ్మెల్యేల వ్యవహారం రచ్చకెక్కిన నేపథ్యంలో చంద్రబాబు ఈ అంశంపై ఎమ్మెల్యేలకు సూచనలు చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసుకోవద్దని పలుమార్లు సూచించారు. కూటమిగా తమకు ఒక అజెండా ఉందని, 2029లోనూ గెలిచి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించాల్సి ఉందని సీఎం చెప్పారు. 15 ఏళ్లపాటు కూటమి కొనసాగితేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు.


# 99 రోజుల ప్లాన్.. డైవర్షన్ డ్రామా

**800 రోజుల వైఫల్యాలను**

**కప్పిపుచ్చుకునేందుకే ప్రగతి ప్రణాళిక: హరీశ్**

హైదరాబాద్, మార్చి 6 మీడియా టుడే

ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు రెండుసార్లు సమర్పించిన లక్షల దరఖాస్తులు చెత్తబుట్టల్లో మగ్గుతున్నాయని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కార్ చేపట్టే 99 రోజుల ప్లాన్ అంతా డైవర్షన్ డ్రామా.. అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా.. చాలా వరకు సంక్షేమ పథకాలను తుంగలో తొక్కారని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ 800 రోజుల వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రణాళికతో ముందుకు వచ్చిందన్నారు. ఇది కేవలం ప్రచార ఆర్భాటానికి తప్ప ప్రజలకు దీని వల్ల ఒరిగేది ఏమీ లేదని విమర్శించారు. లబ్ధిదారులు గతంలో చేసుకున్న దరఖాస్తులకే దిక్కులేదనీ, మళ్లీ పది వారాలపాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చ్ఛసందుకు



సిద్ధమవ్వడం సిగ్గుచేటన్నారు. రైతు భరోసా ఊసే లేదని, పంటకు బోనస్ ఇవ్వడం లేదని, యూరియా కొరతతో రైతాంగాన్ని రోడ్డుపైకి ఈడ్చారని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్.. 'జాబ్‌లెస్' క్యాలెండర్‌గా మారిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల క్లియరెన్స్, పారిశుధ్యం వంటి కనీస బాధ్యతలను కూడా ఒక ఈవెంట్‌లాగా కలర్ ఇచ్చుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందని ఆయన విమర్శించారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగిద్దాం - ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు.**

**బంజారా జాతికి సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తి - ఐటీడీఏ పీవో బి. రాహుల్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి06(మీడియా టుడే):** భారతదేశంలో బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్ రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ ఉత్సవ కమిటీ, భద్రాచలం నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన భోగ్ బండారో కార్యక్రమంలో బంజారా కమిటీ సభ్యులు అతిథులకు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి భోగ్ బండారో, వింతీ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు మాట్లాడుతూ బంజారా జాతి ఐక్యత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జంతు బలికి వ్యతిరేకిగా ఉండి, మహిళలను గౌరవించాలని, ప్రకృతి మరియు వన్యప్రాణులను పరిరక్షించాలని ప్రజలకు బోధించారని తెలిపారు.ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ, బంజారా జాతి అభివృద్ధి కోసం సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు అపారమని అన్నారు. సంచార జీవితం నుంచి తండా జీవితం వైపు బంజారా తెగలను మళ్లించి, మద్యపానం,చెడు అలవాట్లను మాన్పించేందుకు ఆయన కృషి చేశారని తెలిపారు.అహింస, శాంతి, మానవత్వం వంటి విలువలను ప్రజలకు బోధించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ అని పేర్కొన్నారు .కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఉన్న బంజారా సమాజానికి సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తిదాయకుడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివ నాయక్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పి వి టి జి అధికారి గన్యా ,బంజారా సంఘం నాయకులు భూక్యా రంగా, లకావత్ వెంకటేశ్వర్లు, బన్సీలాల్, మోహన్ లాల్, గోవింద్, భూక్యా రంజిత్, రాందాస్, భూక్య సాయి కౌశిక్, , నాగులు, వంకుదోత్ కృష్ణ, బిక్ష, సైదులు, శీతల నాయక్, రాందాస్, మోహన్ నాయక్, కోటి, జుంకీలాల్, సీతయ్య నాయక్, మదన్ నాయక్, మదర్, బంసిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై అవగాహన సదస్సు

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహణ**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మార్చ్ 06**

ప్రజా ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల సమస్యలను సమన్వయంతో పరిష్కరించేందుకే 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ల ఆధ్వర్యంలో ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు

**జిల్లా ఇంచార్జి ఐటీ, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖ మంత్రి మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమం అందని వారిని గుర్తించి నిర్లక్ష్యం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు.

**శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ**

99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల వద్దకే అధికారులు వస్తున్నారన్నారు. ఇప్పటికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు.

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**

మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 5 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన భోజనాన్ని అందించే దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు.ఈ అవగాహన సమావేశంలో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలతో పాటు వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'



**భద్రాచలం, మార్చి 06(మీడియా టుడే):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు సమక్షంలో ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ తెలిపారు.శుక్రవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు పాల్గొని, ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్‌తో కలిసి "పచ్చదనం--పరిశుభ్రత ప్రతిజ్ఞ" కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పది రోజుల కార్యాచరణ ద్వారా పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పారిశుద్ధ్యం, అసంపూర్ణ నిర్మాణ పనులు, మరమ్మత్తులు వంటి వివిధ కార్యక్రమాలను పూర్తి చేయడానికి మంచి అవకాశమని తెలిపారు.అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, బోధన,బోధనేతర సిబ్బంది కలిసి "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక"పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధన ,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన యువత, రైతులకు తేనెటీగల పెంపకంపై ఉచిత శిక్షణ



**భద్రాచలం, మార్చి 06(మీడియా టుడే):** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం ,ఎన్ఐఎమ్ఎస్ఎంఈ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం భద్రాద్రి కొత్త గూడెం జిల్లాల పరిధిలోని గిరిజన ప్రాంత నిరుద్యోగ యువత ,రైతులకు తేనెటీగల పెంపకం కోర్సులో 5 రోజులపాటు ఉచిత శిక్షణను కల్పించుటకు దరఖాస్తులు స్వీకరించబడునని ఐ.టి.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు.తేనెటీగల పెంపకం కోర్సునకు కావలసిన విద్యార్హత హనీ హంటర్స్ / ఆసక్తి గల యువతి/ఆసక్తిగల రైతులు,18 నుండి40 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, స్త్రీ, పురుషులకు భద్రాచలం వైటీసీలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత,రైతులు విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు,కుల ధృవీకరణ జిరాక్స్ పత్రాలతో 12.03.2026న ఉదయం 09.00 గం.లకు ఐటిడిఎ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు (గిరిజన భవనం వెనక) కౌన్సెలింగ్ కి హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

# శిల్పా కళా వేదికలో సీఎం రేవంత్ రెడ్డి స్పీచ్ పాయింట్స్

**ఈ ప్రభుత్వం మీది**



మీరంతా కోరుకుంటే , ప్రజా పాలన రావాలి, ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు.. 2023 లో మా దగ్గర అధికార యంత్రాంగం, అక్రమ సంపాదన లేదు.. అక్రమ కేసులు, అక్రమ సంపాదనతో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న వారు ఒక వైపు, చచ్చినా సరే ఎన్నికల్లో గెలవాలని చిత్తశుద్ధి తో మేం చేసిన ప్రయత్నం మరో వైపు.. మాటలు, మూటలతో అయితే మేం ఎన్నికల్లో గెలిచేవాళ్లం కాదు..ాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోంది..పోరాటంలో కొంత మంది ప్రాణాలు కూడా పోయాయి..ఎలా అయితే సాధించుకోవాలన్న తపనతో కొందరు ప్రాణ త్యాగాలు చేశారు.. ఎన్నో చిక్కుముడులు, కమిషన్లు, తర్జనభర్జనలు జరిగాయి.. 20 ఏళ్ల నుంచి ఈ సమస్యను ప్రత్యక్షంగా నేను చూస్తూ వస్తున్నాను.. మీరు కోట్లాడిన ప్రతి సందర్భంలో నా చేతనైనా సాయం చేస్తూ వచ్చాను.. క్రిష్ణ మాదిగ, సతీష్ మాదిగ నా దగ్గరకు వచ్చినప్పుడు చేతనైన సాయం చేసి అండగా నిలిచాను.. అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఆ నాటి పాలకులు సండ్ర వెంకటవీరయ్య, సంపత్ కుమార్ తో పాటు నన్ను బయటకు గెంటివేశారు.. నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరీకుడు అనే పాత్రలు ఇష్టం.. కర్ణుడికి అవమానం జరిగినప్పుడు పోరాటం చేశారు.. మిత్రధర్మాన్ని నేరవేర్చాడు.. నేను కూడా మిత్రధర్మాన్ని నిర్వర్తించాను.. మాదిగలకు నేను అండగా నిలబడ్డాను ఘటోత్కచుని కుమారుడు బర్బరీకుడు.. బలహీనుల పట్ల నిలబడి కొట్లాడటం అనే గొప్ప లక్షణం ఉన్నవాడు..వర్గీకరణ లో న్యాయం ఉంది.. మీరు బలహీనులు కాబట్టే నేను మీకు అండగా నిలబడ్డాను.రాజకీయపరమైన ఒత్తిడి వచ్చినా మాదిగల పక్కన నిలబడ్డానునా ప్రయత్నంలో మంత్రి వర్గ సహచరులు, అధికారులు సమయస్పూర్తిని చూపించి అండగా నిలబడ్డారు.. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత వర్గీకరణను అమలు చేసిన మొదటి రాష్ట్రం మనదే.. వర్గీకరణ అన్ని సమస్యలకు పరిష్కారం చూపించకపోచ్చు.. ప్రమోషన్లు, ఉన్నత విద్య, భూములు , లిడ్ క్యాప్ భూములను కాపాడుకోవడం వంటి సమస్యలను పరిష్కరించడం పెద్ద విషయం కాదు.. ముందుండి సమస్యలను పరిష్కరిస్తున్నప్పుడు వెనుక నుంచి జరిగే దాడులను మీరు ఆపాలి.. వెనక నుంచి జరిగే దాడుల విషయంలో మీ జాతి నాకు అండగా ఉండాలి.. నిరంతరం అప్రమత్తంగా ఉండి సమస్యలను అర్థం చేసుకుని ముందుకు వెళ్లాలి.. ప్రభుత్వానికి కళ్లు, చెవులు, బ్రాండ్ అంబాసిడర్లు నా ప్రభుత్వ ఉద్యోగులే..99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకున్నాం.ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.. ప్రతి పేద వాడికి రేషన్ కార్డు అందాలంటే మీరు కష్టపడి పనిచేయాలి..సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి కోసం పేదలు ఎదురు చూస్తున్నారు.అత్యంత వెనుకబాటు తనంలో మాదిగ జాతి ఉంది.. ప్రభుత్వ. ఉద్యోగులు వాళ్లకు అండగా ఉండాలి.. సంక్షేమం, అభివృద్ధి ని అందించాలన్నదే మా సంకల్పం..ప్రతి నెల 1000 మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అవుతున్నారు.. నెలకు 1000 కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తోంది.. అయినా సమన్వయం చేసుకుని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాం. .ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులది.. అక్రమాలను అరికట్టి ఖజానా కు నిధులు తీసుకువస్తే పది మందికి సహాయం అందుతుంది.. గతంలో జాగీరుదారులు, జమీందార్ల దగ్గర వేలాది ఎకరాల భూములు ఉండేవి.. అసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుంది.. పంచడానికి ప్రభుత్వం దగ్గర భూములు లేవు.. ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు పరిమితం గా ఉంది.. దారిద్ర్య రేఖ లో ఉన్న జాతి ముందుకు నడవాలంటే విద్య అవసరం.. నా దగ్గర ఉన్న విద్యా శాఖలను ప్రక్షాళన చేస్తున్నాను.. నాణ్యమైన విద్య కోసం ప్రణాళికలు రచిస్తున్నాం..ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు కాస్మోటిక్ , డైట్ ఛార్జీలు పెంచాం.. విద్య ఒక్కటే మీ జీవితంలో మార్పు తీసుకువస్తుంది..అవకాశం వస్తే పది మందికి సాయం చేస్తారనే మంచి పేరు మీరు, నేను తెచ్చుకోవాలి.. మీ జాతి కోసం ఏం చేయాలో అన్ని చేస్తాం..మీ హక్కులను చట్టబద్దం చేసి కాపాడుతాం.. చట్టబద్ధమైన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మీది..గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చింది..చెప్పులు కుట్టుకొమ్మని చెప్పింది.. బర్రెలు,గొర్రెలు , చేపలు కాదు.. చెప్పుకుట్టుకున్న జాతి ఈ రాజ్యాన్ని నడపాలి.. కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు కావాలి..తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి.. నా శక్తి ఉన్నంత వరకు మీకు సాయం చేస్తాను.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మీరాకుమార్ ఎలా పనిచేశారో అలాంటి స్ఫూర్తితో పనిచేస్తా.. ఎస్సీ వర్గీకరణ చేసినప్పుడు రేవంత్ మాదిగ, బీసీలు రేవంత్ యాదవ్, వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి ఇస్తే రేవంత్ ముదిరాజ్ అని, సిక్కులు సర్దార్ రేవంత్ అని అసదుద్దీన్ కు సాయం చేశానని రేవంతుద్దీన్ అని నన్ను అన్నారు..ఎలా పిలిచినా ఇబ్బంది లేదు.. నేను అందరి వాడిని.. సీఎంగా వచ్చిన అవకాశాన్ని పది మంది కి సహాయం చేయడానికే అని భావిస్తున్న..వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని మీ జాతికి చేయూత ఇచ్చినప్పుడే నాకు నిజమైన సంతోషం కల్గుతుంది..

## రీ లైఫ్ హాస్పటను పర్యవేక్షించిన మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మర్చి5**

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటున అయిన రిలైఫ్ హాస్పటల్ పర్యవేక్షించిన మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ శంషాబాద్ మండలంలో చుట్టుపక్కల గ్రామాలలో మున్సిపాలిటీకి తక్కువ దూరంలో రీ లైఫ్ హాస్పిటల్ ఏర్పాటు చేశారని అన్నారు ఈ హాస్పిటల్లో అన్ని రకాల వైద్య చికిత్సలు చేపడతాయని సూచించారు. ఈ కార్యక్రమం లోఅనంద్ కూమర్,చిట్టిపల్లి డాక్టర్ బార్గవి,శివరాక్, ప్రక్ మోహన్,కిరాణ్ మహి,డాక్టర్ పూనతి,డాక్టర్, శ్రీనువాస్,మజీ కౌన్సిలర్ తాజ్ బాబా,జనరల్ మనేజర్ అబ్దుల్ ,కాలామ్, మర్కేట్ మనేజర్ రవిందర్,గౌస్, బాబా,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిఎన్‌జి ఓస్ రూపొందించిన డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

### ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : జిల్లా విద్యాశాఖ కార్యాలయం కలెక్టరేట్ ఐ డి ఓసి నందు టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా కమిటీ చే రూపొందించబడిన డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి విద్యాశాఖ బాధ్యులు ఎర్రమళ్ళ శ్రీనివాసరావు జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ చావా శ్రీనివాసరావు విద్యాశాఖ మినిస్ట్రీయల్ ఫోరం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం దేవేంద్ర కుమార్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎన్జీవోఎస్ ఇచ్చే ప్రతి కార్యక్రమంలో విద్యాశాఖ ముందుంటుం దని భవిష్యత్ జరిగే టీఎన్జీవోఎస్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముందుండాలని కోరారు .మార్చి 8 తారీఖున టీఎన్జీవోఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో విద్యా శాఖలో , ఐడిఓస్ లో ఉన్న మహిళా ఉద్యోగ సోదరీమణులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు .రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో చేపట్టే సంక్షేమ పథకాలు ప్రతి విద్యార్థికి చేరేవరకు విద్యాశాఖ సిబ్బంది కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లా విద్యాశాఖ ముందు వరుసలో ఉన్నదని అన్నారు. టిఎన్జీవోఎస్ ఇచ్చే ప్రతి కార్యక్రమంలో ఐక్యంగా పాల్గొని సంఘం అభివృద్ధిలో ముందుండాలని అలా ముందున్నప్పుడే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు పెండింగ్ లో ఉన్న డిఎలు మెరుగైన పిఆర్సి ని సాధించుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో మధ్యాహ్న భోజన పథకం సంబంధించి ఎండిఎం పోస్టులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టు లను ప్రమోషన్స్ ఇచ్చి భర్తీ చేయాలని విద్యాశాఖలో కేడర్ స్ట్రెంత్ ను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, ఏం దేవేందర్ ,కుమార్ ,యూసఫ్ ,హైమద్ ,ఆర్. అశోక్ ,జిలాని, కే .శ్రీనివాస్ ,జి .స్వర్ణలత ,అప్పారావు, రెహ్మాన్, పూర్ణ, ప్రసాద్, మాణిక్యం ,ఏ .రమేష్, యూసఫ్, పాషా, సుధీర్ ,యాకూబ్ పాషా, ఏ ఎం ఓ ప్రభాకర్ రెడ్డి సీఎమ్ఓ ప్రవీణ్ ,భాను, ఏఎస్ఓ వజ్జా కిషోర్, భాస్కర్ ,శ్రీదేవి, జరీనా, శాంత కుమారి, అనిత, సునీత, నరేందర్ ,మాధవరావు, సుబ్రహ్మణ్యం, నాగేందర్ ,శ్రీను, నాగేశ్వరరావు, భాష ,పాష, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త టెండర్ అమలు కాక రోడ్డున పడ్డ ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది

### పాత పద్ధతిలోనే పోస్టులు కొనసాగించాలటూ

### ఏరియా జిఎం కు వినతి పత్రం సమర్పణ

**మందమర్రి / మీడియా టుడే మార్చ్ 6 2026:**



మందమర్రి ఏరియా సింగరేణి లో పనిచేసే ప్రవేటు సెక్యూరిటీ సిబ్బంది శుక్రవారం మందమర్రి ఏరియా జిఎం కార్యాలయం ఎదుట బైఠాయించి తమను యధావిదంగా పాత పద్ధతిలో తమ పోస్టులను కొనసాగించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం మందమరి ఏరియా జిఎం కు తన చాంబర్లో కలిసి సమస్యను వినతి పత్రం ద్వారా తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన ఏరియా జియం మరో పది రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని అన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది మాట్లాడుతూ తాము పని చేస్తున్న సెక్యూరిటీ సంస్థ కాలపరిమితి ముగిసి మరో కొత్త సెక్యూరిటీ సంస్థకు అనుమతులు వచ్చాయని అయినా కూడా తమకు డ్యూటీలు ఇవ్వకుండా ఆపి వేశారని, మొత్తం 213 మంది డ్యూటీలు లేక తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని, తాము బ్రతకడం కష్టమవుతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. 126 పోస్టులుపాతపద్ధతిలోనేతమకు కేటాయించాలని సింగరేణి యాజమాన్యాన్ని వేడుకున్నారు. కొత్త కాంట్రాక్టర్ వెంటనే తమ విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 100 మంది ప్రైవేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ విధానాలతో దళితుల మనుగడకు ముప్పు

**-ఉద్యమించేందుకు దళితులు ఏకం కావాలి**

**-కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్రపాల్ గౌతమ్**





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 06 :**

భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న దళిత వ్యతిరేక, అభివృద్ధి నిరోధక విధానాలను ఎండగడుతూ ఉద్యమించేందుకు దళితులంతా ఏకం కావాలని ఏఐసీసీ జాతీయ ఎస్సీ విభాగం అధ్యక్షుడు రాజేంద్ర పాల్ గౌతమ్ పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీ భవన్ లో టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన టీపీసీసీ ఎస్సీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ దళితులను అణగదొక్కేందుకు బీజేపీ, ఆ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తున్నదని ఘాటుగా విమర్శించారు. దళితులపై రాజకీయంగానే కాకుండా ఆధ్యాత్మిక పరంగానూ పెత్తనం చెలాయించాలని చూస్తున్నదని, ఈ కుట్రలను తిప్పి కొట్టకుంటే దళితుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ పాలకులు పథకం ప్రకారమే దళితులనువిద్యకు దూరం చేస్తున్నారని, ఈ విధానాల ఫలితంగానే ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు విద్య దళితులకు, బడుగు బలహీనవర్గాలకు అందని ద్రాక్షగా తయారయిందని ఆయన విమర్శించారు. గత పన్నెండు సంవత్స రాలలో కేంద్ర బడ్జెట్ లో విద్యకు కేవలం రెండు శాతం మాత్రమే నిధులు కేటాయిస్తుండటం వల్ల కేంద్ర ప్రభుత్వ విధానమేమిటో తేటతెల్లమవుతున్నదని ఆయన పేర్కొన్నారు. అందువల్లనే దళితులకు, బడుగు బలహీనవర్గాల పిల్లలకు స్కాలర్ షిప్పులు కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాకుండా ప్రభుత్వరంగ విద్యా సంస్థలకు నిధులు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేస్తున్నారని, తద్వారా పిల్లలు విద్యకు దూరమై కూలీ పనులు చేసుకునే పరిస్థితి కల్పించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### 12న బాధ్యతల స్వీకరణ

టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన గాంధీ భవన్‌లోటీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం దళితులను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తోపాటు దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, అన్ని దళిత సంఘాల నాయకులు హాజరవుతారని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళితులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ విభాగం సమన్వయకర్త శుక్లా, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.ప్రీతం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రమేష్, టీపీసీసీ దళిత విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, ఉస్మానియా జాక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకాసురులకు అధికారుల అండదండలు

**గోదావరిలో అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపివేయాలి - పూనెం సరోజ డిమాండ్**

**అక్రమ తవ్వకాలపై అధికారులకు ఫిర్యాదు చేస్తాం - రేణుక అక్షర మహిళా మండలి**

**మణుగూరు ,మార్చి 06(మీడియా టుడే):**

మణుగూరు మండలంలోని సాంబాయిగూడెం వద్ద గోదావరి నదిలో పట్టా భూముల పేరుతో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. శుక్రవారం రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పంటలు పండుతున్న భూముల పేరుతో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం సరికాదని పేర్కొన్నారు. అక్రమంగా జరుగుతున్న ఈ ఇసుక తవ్వకాల వల్ల గోదావరి నది పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని, నది తీర ప్రాంతాలు క్రమంగా కుంగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే భారీ వాహనాల రాకపోకల వల్ల గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇసుక మేటలు లేని భూములకు అనుమతులు పొంది గోదావరిలో సుమారు 25 అడుగుల లోతు వరకు నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయని తెలిపారు సాంబాయిగూడెంలో జరుగుతున్న అక్రమ ఇసుక క్వారీలపై జిల్లా కలెక్టర్ వెంటనే దృష్టి సారించి, గోదావరిలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను



నిలిపివేయాలని ఆమె డిమాండ్ చేశారు. గతంలో జరిగిన అక్రమ ఇసుక తవ్వకాలపై కూడా జరిమానాలు విధించాలని కోరారు. ఈ అంశంపై టీజీఎండీసీ జిల్లా అధికారులు,రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, లక్కింశెట్టి హేమలత, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై టియు డబ్ల్యు జే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతి

**అధికారులతో చర్చించి సత్వరమే పరిష్కారానికి హామీ**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం: ఖమ్మం జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టి యు డబ్ల్యూ జె (టి జి ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో ప్రగతి ప్రణాళిక పై జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్రం రెవిన్యూ శాఖ మంత్రిని కలిసిన టిజె యఫ్ నాయకులు ,వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు తక్షణమే పంపిణీ చేయాలని ,జర్నలిస్టులకు అక్రిడేషన్ కుదింపు చేసే జీవో నెంబర్ 252 సరిచేసి అర్హులైన వారందరికీ అక్రిడేషన్ ఇవ్వాలని కోరారు. గత ఎన్నో రోజులుగా తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. అనంతరం మంత్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఉన్నతాధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి ఓ స్పష్టమైన నిర్ణయాన్ని తెలుపుతామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యూనియన్ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి వెన్నబోయిన సాంబశివరావు, టెంజ్ జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శులు బిగ్ టివి భాస్కర్, ఆర్ టి వి ఉదయ్, సిక్స్ టివి హరీష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, జిల్లా నాయకులు తోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'మీడియా టుడే' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో బి. రాహుల్

**సమాజ అభివృద్ధిలో మీడియా కీలక పాత్ర - పీవో రాహుల్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి06(మీడియా టుడే):**

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా ఒక కీలక స్తంభమని,ప్రజలకు నిజమైన సమాచారం అందిస్తూ సమాజంలో చైతన్యం తీసుకురావడంలో పత్రికలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో 'మీడియా టుడే' జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను పిఓ బి. రాహుల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత మీడియాపై ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావడంలో కూడా మీడియా ఒక వంతెనగా పనిచేస్తుందని తెలిపారు. నిజాయితీగా వార్తలను అందిస్తూ సమాజానికి దిశానిర్దేశం చేయాలని ,బాధ్యతా యుతమైన





జర్నలిజంతో ప్రజల విశ్వాసాన్ని పొందాలని అన్నారు. పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ..పత్రిక యా జమాన్యానికి, జిల్లా బ్యూరోకు,పత్రిక ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఐటీడీఏ జనరల్ డేవిడ్ రాజు మాట్లాడుతూ,సమాజంలో చైతన్యం తీసుకురావడంలో మీడియా ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజలకు సమయానుకూలంగా, నిజమైన సమాచారాన్ని అందించడం పత్రికల బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనం స్టాలిన్,దిశా బాబి,నిజం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్య అభివృద్ధి కొరకు సకల సదుపాయాలు కల్పిస్తాం

## పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తెల్ల విజయ్ / డియర్ టుడే,మార్చి 6, 2026:**
ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలలలో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట ప్రాంతంలో గల ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన బస్సులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు రేఖ, జగతీ దేవి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. నిధుల నుండి 2 బస్సులు, డి. ఎం. ఎఫ్. టి. నిధుల నుండి 1 బస్సు మొత్తం 80 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చి వైద్య విద్య అభ్యసిస్తున్నారని, వైద్య విద్య అనేది ప్రత్యేకమైనదని తెలిపారు. చదువుకోవడం అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, ఉన్నత చదువులు అభ్యసించి ఆదర్శంగా నిలవాలని, ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవ అందించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. గడిచిన 2 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం, బెల్లంపల్లి, రేచిని ఇతర ప్రాంతాలలో ఓవర్ బ్రిడ్జిలు, ఇతర అభివృద్ధి కొరకు అనుమతులు పొంది పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తూ అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు నిలుపడం ద్వారా రైల్వే శాఖకు ఈ ప్రాంతం నుండి అధిక ఆదాయాన్ని సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని పటిష్టపరిచి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులు ఏకాగ్రతతో, చిత్తశుద్ధితో చదివి దేశంలో మంచిర్యాల ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలని, ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తామని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతాయని, తద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థుల కొరకు త్వరలోనే స్పోర్ట్స్ కిట్లను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల కొరకు నూతన శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు 1 వేయి మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. వైద్య విద్య కొరకు అవసరమైన తరగతి గదులు, ల్యాబ్, మెటీరియల్, ఫ్యాకల్టీ ఇతర అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన బస్సులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇటీవల వరుసగా జరిగిన పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల కారణంగా ఆలస్యం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య విద్య ఎంతో ఖర్చుతో కూడుకుందని, అర్హత గల విద్యార్థులకు ప్రభుత్వం విద్య అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య విద్యను పూర్తి చేసి సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్ ఓ డి శ్రీకాంత్, ఎ. డి. తులసీదేవి, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చి 6**
శేరిలింగంపల్లి డివిజన్... గచ్చిబౌలి విలేజ్ స్ట్రీట్ నెం. 2 లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసీ రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. నాన్యాతతో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన డ్రైనేజీ పనులను కూడా పూర్తి చేసి ఎమ్మెల్యే సహకారంతో త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏఈ నిఖిల్, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ కుమార్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, ఆఫ్జల్, గడ్డ సదానంద్, శివ, గడ్డ గణేష్, రహీం, ప్రవీణ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి విద్యాలయలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## - వివిధ వేసాధారణలతో అలరించిన టీచర్లు




**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చ్ 6**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బి హెచ్ ఇ ఎల్ టౌన్ షిప్ లోని జ్యోతి విద్యాలయలో వేడుకలు ఘనంగా నిర్వహించారు వివిధ వేషాధారణలతో టీచర్లు అలరించారు. మహిళలు . పోషించే పాత్రలు, నిర్వహించే పదవులు అయిన లాయర్, డాక్టర్, పోలీస్ టీచర్, డ్యాన్సర్, వ్యాపారం రంగం, పొలిటీషియన్, పోరాట యోధురాలు, వీర వనితలు, స్పోర్ట్స్ టీచర్లు వంటి వేషధారణల్లో అలరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండడం గర్వించదగ్గ విషయమని కరస్పాండెంట్ అంబ్రోస్ బెక్, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి లు తెలిపారు. మహిళలు ఎక్కడ పూజింప బడతారో అక్కడ దేవతలుంటారని తెలిపారు. మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరని అనేక సందర్భాల్లో నిరూపించారని పేర్కొన్నారు. కుటుంబ భారంతో పాటు విద్యా, ఉపాధి రంగాలను కూడా చక్కగా నిర్వహిస్తారని వారిని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాద్యాయురాళ్లు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

## రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తెల్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 6, 2026:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్.పి. అఖిల్ మహాజన్, శాసనసభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు ఇతర అధికారులతో కలిసి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, రెవెన్యూ మినహా 15 రోజుల కంటే ఎక్కువగా ఎటువంటి ఫైల్ పెండింగ్ ఉండకూడదని, ప్రతి కలెక్టరేట్, రెవెన్యూ, తహసిల్దార్ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్ సంబంధిత రిజిస్టర్ నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి నివేదిక సమర్పించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల అసెస్మెంట్ పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, త్రాగునీటి పంపిణీ పై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. కలెక్టర్లు విద్య, ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా సక్రమంగా చర్యలు తీసుకోవాలని, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోని సిఎంఆర్ డెలివరీ బకాయిలు ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులకు జిల్లా స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి సరైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. జిల్లా వారిగా, శాఖల వారీగా పైన పేర్కొన్న అంశాలకు సంబంధించిన నివేదిక సిద్ధం చేసి ఉంచాలని, జిల్లా స్థాయిలో త్వరలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ 99 రోజులకు గాను ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈరోజు నుంచి పారిశుధ్య ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ఈ- ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ చేయడం జరుగుతుందని, భూభారతిలో దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వివిధ స్థాయిలలో ఉన్న భవనాలు నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటికి సంబంధించి నెలకొన్న చిన్న సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, అమృత్ కి సంబంధించి పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు దశల వారీగా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులకు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగిందని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశీష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్త్రీశక్తి భవనాన్ని శంకుస్థాపన చేసిన సర్పంచ్ పాలకి సురేష్



**కోదాడ, మార్చి 06 (మీడియా టుడే)-:**
కోదాడ మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో నూతన స్త్రీశక్తి భవనం భూమి పూజ శంకుస్థాపన చేయడం జరిగింది,అదేవిధంగా నెమలిపురి రోడ్ కు సి సి రోడ్ కు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పాలకి సురేష్ మాట్లాడుతూ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి కుమార్ రెడ్డి సహకారంతో దోరకుంట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పత్తిపాక రమాదేవి,మహిళా సంఘాల అధ్యక్షులు నీలవేణి,ఫాతిమా గ్రామపంచాయతీ, వార్డ్ మెంబర్స్ కస్పరాజు ఉపేంద్ర షేక్ హమీనా దాసరిఉమా పత్తిపాక రాము ,శీలం నాగమణి వనపర్తి పిచ్చయ్య కన్నె రామకృష్ణ ,పాలడుగు జాన్ కొనపర్తి తిరుమల చారి మరియు కాంగ్రెస్ నాయకులు గద్దల వెంకటేశ్వర్లు అధ్యక్షులుపత్తిపాక వెంకటేశ్వర్లు,ఒగ్గు నాగేంద్రబాబు సుంకర మల్లేష్ సొండు,ఈమని పిచ్చిరెడ్డి పత్తిపాక రామ్మూర్తి పత్తిపాక రమేష్ వీరస్వామి శీలం బజార్ దాసరి వీరబాబు నోముల బాలకృష్ణ గ్రామంలోని పెద్దలు , తదితరులు పాల్గొనడం జరిగింది.

# మరణాన్ని తాకి మృత్యుంజయురాలైన కొండెంగ



**కోదాడ, మార్చి 06 (మీడియా టుడే)-:**
కోదాడ ప్రాంతీయ పశువైద్య శాలలో సి పి ఆర్, అత్యవసర చికిత్సతో పునఃప్రాణం. వివరాల్లోకి వెళ్తే భరాఖత్ గూడెం లో ఒక రైస్ మిల్లు యజమాని కోతుల బెడదనుండి రక్షించుకోవడానికి నూజివీడు నుండి నాలుగు రోజుల క్రితం ఒక కొండెంగ ని కొనుక్కొని తెచ్చారు. వచ్చిన దగ్గర నుండి తిండి తినకుండా పడుకొని నీరసంగా ఉంటుంది. కొత్త ప్రాంతం వలన తినడం లేదేమో లే అని అనుకున్న యజమాని దానిని అంత సీరియస్ గా తీసుకోలేదు. శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా కొండెంగ కింద పడిపోయి ఒళ్లు చల్లబడి బాడీ బిగదీసుకుపోవడం తో కంగారు పడిన యజమాని వైద్యం కోసం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకి తరలించారు.కొండెంగను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, నాలుగు రోజులుగా తిండి లేకపోవడం అంతకు ముందు సుదూరం ప్రయాణించి రావడం తో ఒంట్లో సత్తువ లేక బీపీ కూడా పడిపోయి శరీర ఉష్ణోగ్రత 90 డిగ్రీలకు పడిపోయి కోమా దశలో ఉన్న కొండెంగ బ్రతికే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. చికిత్సకు యజమాని ఒప్పుకోవడం తో రక్తం లోకి గ్లూకోజ్ బాటిల్ పెట్టి అత్యవసర స్పందనకోసం స్టెరాయిడ్ ఇంజక్షన్ మరియు నరాల సంబంధిత ఔషధాలు ఇచ్చారు. గ్లూకోజ్ నడుస్తుండగా మధ్యలో కొంత తెలివిలోకి వచ్చిన కొండెంగ కి మరలా ఫిట్స్ లాగా వచ్చి గుండె కొట్టుకోవడం ఆగి ఒళ్ళు వేలాడబడడంతో చనిపోయిందని భావించారు యజమాని. తక్షణమే స్పందించిన అసిస్టెంట్ డైరెక్టర్ కొండెంగకి సీపీఆర్ నిర్వహించి గుండె స్పందన, శ్వాస తిరిగి వచ్చేవరకు కాళు మర్దన చేసి ప్రయత్నించారు . అనంతరం ఇన్ పేషంట్ గా కొండెంగ ను ఆసుపత్రిలోనే ఉంచి మెలకువ వచ్చాక కూడా ఆసరాకోసం కొబ్బరి నీళ్లు తాగించి పర్యవేక్షణలో ఉంచగా మూడున్నర గంటలకు కొండెంగ లేచి కూర్చొని ఆశ్చర్యం కలిగించింది. పోయిన ప్రాణం తిరిగి దక్కిన ఆనందంలో అక్కడ ఉన్నవారి అందరిమొహాల్లోనూ నవ్వులు వచ్చాయి.పూర్తిగా కోలుకున్నాక ఆసుపత్రి నుండి డిశ్చార్జి చేశారు. ప్రాణాలు పోయాయి అనుకున్న కొండెంగ తిరిగి ప్రాణం పోసుకొని తనవెంటతీసుకెళ్లడం ఎంతో సంతోషంగా ఉందని యజమాని తెలిపారు చికిత్సలో సిబ్బందికర్ణ పాల్గొన్నారు

# కరీంనగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో బ్రైడల్ షో

**బ్రైడల్ షోనీ ప్రారంభించిన ప్రారంభించిన - డాక్టర్ ఆకుల శైలజ,స్టోర్ హెడ్ ఫవాజ్**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 06 :**
కరీంనగర్ మలబార్ గోల్డెన్ డైమండ్స్ లో బ్రైడల్ షో ఆభరణాల ప్రదర్శనను డాక్టర్ ఆకుల శైలజ కరీంనగర్ ఐ ఎం ఏ అధ్యక్షురాలు,స్టోర్ డైరెక్టర్ ఫవాజ్, కస్టమర్లచే కలిసి ప్రదర్శనని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆకుల శైలజ మాట్లాడుతూ మలబార్ అంటేనే నమ్మకం, శ్రేష్టతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో భాగంగా కస్టమర్ల కోసం ప్రత్యేకంగా అన్ని రకాల వయస్సు గలవారికి అనుగుణంగా గోల్డ్, డైమండ్, ప్రీసియా స్టోన్స్, అన్ కట్ డిజైన్స్ అందుబాటు దరలలో లభిస్తాయని తెలిపారు. అనంతరం మలబార్ స్టోర్ హెడ్ ఫవాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ యొక్క బ్రైడల్ జ్యువలరీ షో సందర్భంగా కరీంనగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో ప్రతి ఆభరణాల కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, బంగారం, రత్నాభరణాలు, అన్ కట్ ఆభరణాల తరుగు ఛార్జిలపై 40 శాతం తగ్గింపు ఉందని,అలాగే వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు ఉందని,ఈయొక్క ఆఫర్ మార్చి 7 నుండి మార్చి 16 వరకు కొనసాగుతుందని



తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ సోహల్, అసిస్టెంట్ మేనేజర్ సిద్ధాంత్,మార్కెటింగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వెలిగేటి విక్కీ,మార్కెటింగ్ ఇంచార్జ్ శ్రీనివాస్,కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



**రాయికల్-మీడియా టుడే-మార్చి 6:**
మహిళలు వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం ధర్మాజీపెట గ్రామంలో 10లక్షలతో వెలుగు కీర్తి మహిళ సంఘం, కట్కాపూర్ గ్రామంలో 10లక్షల చొప్పున 20లక్షల నిధులతో సౌమిత్రి, లక్ష్మీ నరసింహ మహిళా సంఘం, వస్తాపూర్ గ్రామంలో 10లక్షల నిధులతో దుర్గామాత మహిళా సంఘం నూతన భవన నిర్మాణాలకు శుక్రవారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వం లక్ష్యమని, మహిళల కేంద్రంగా వారి పేరు మీదనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, మహిళలు వడ్డీలేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలనిమహిళలు పారిశ్రామికవేత్తలుగా.. వ్యాపారస్తులుగా మారాలని మహిళా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చాలా మంచిదని....నూతన ప్రజా ప్రతినిధులు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజల మన్ననలు పొందుతారని... గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, త్రాగు నీరు తదితర కార్యక్రమాలపై 99రోజుల కార్యాచరణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, ఎంపీడీవో చిరంజీవి, ఎంపిఓ సుష్మా, సర్పంచులు గంగారెడ్డి, గూగులోతు తిరుపతి, పడాల పూర్ణిమ, బెజ్జంకి మోహన్, ఉప సర్పంచులు అంజాద్, గణేష్, సంజీవ్, ఏఈ ప్రసాద్, నాయకులు లావుడ్యా సంధ్యారాణి, సురేందర్ నాయక్, రవీందర్రావు, కోల శ్రీనివాస్, ఏనుగు మల్లారెడ్డి, రాజమౌళి, రాజిరెడ్డి , షేక్ ముజాహిద్, ధర్మరాజు, హరీష్, వెంకటేశ్, చిరంజీవి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్ శేఖర్ రెడ్డి, శ్రీదర్ రెడ్డి, ధర్మరాజు, మల్లయ్య, బాపన్న, అభి, రాజశేఖర్, గంగరాజం, తిరుపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తలసేమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**మణుగూరు ,మార్చి 06(మీడియా టుడే):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన బ్లడ్ వారియర్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు తలసేమియా అనే జన్యుపరమైన వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుండి రక్త నమూనాలను సేకరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డి. భద్రయ్య మాట్లాడుతూ, తలసేమియా వంటి జన్యుపరమైన వ్యాధులను హెచ్‌పీఎల్‌సీ పరీక్ష ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. సాధారణంగా ఈ పరీక్షకు ఎక్కువ ఖర్చు అవుతుందని, అయితే కళాశాల విద్యార్థుల కోసం తపాడియా పరీక్షా కేంద్రం వారు ఉచితంగా హెచ్‌పీ ఎల్‌సీ పరీక్ష నిర్వహించేందుకు ముందుకు వచ్చారని అన్నారు.విద్యార్థుల్లో ఎవరైనా తలసేమియా బాధితులుగా గుర్తించినట్లయితే వారికి అవసరమైన రక్తదాతలను ఏర్పాటు చేయడానికి స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థుల నుండి రక్త నమూనాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ వారియర్ సంస్థ కోఆర్డినేటర్ రాజాసింగ్ నిఖిల్, నిఖిల,



కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియా, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. భాస్కరరావు, డాక్టర్ సాంబమూర్తి, సతీష్, నాగిరెడ్డి, స్నేహ, శిరీష, వీణ, తలాత్ ఆరా, నరసింహరావు, శ్రీకళ, నవీన్ కుమార్, పద్మ, సువర్ణ, కవిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలను తీర్చటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: బండారు



**మీడియా టుడే మధిర:**
ప్రజలకు సౌకర్యంతమైన పాలన అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందని ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ కి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సిసి రోడ్డు పనులకు సర్పంచి తల్లపరెడ్డి నాగిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించడం జరిగింది. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా మండల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సమృద్ధిగా నిధులను సమకూర్చుకొని అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ
## నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు నాయకులు



**మీడియా టుడే మధిర:**
మధిరలో పలు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు.ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి యరమల కృష్ణారెడ్డి, రేణుక దంపతుల కుమారుడు సాంబశివరెడ్డి వివాహం మధిర వాస్తవ్యులు శీలం కాశి విశ్వేశ్వరరెడ్డి పద్మ దంపతుల కుమార్తె శ్రావణి తో మధిర రెడ్డి గార్డెన్స్ లో శుక్రవారం బంధువులు, ఆహ్వానితుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరావు, మాజీ జెడ్పిటిసి చైర్మన్, మధిర అసెంబ్లీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు హాజరై నూతన దంపతులను అక్షంతలతో ఆశీర్వదించారు. ఇంకా నియోజకవర్గంలోని ఇరువురి తరపున బందు గణం శ్రేయోభిలాషులు విచ్చేసి నూతన దంపతులుగా ఒకటవుతున్న వారి జీవితం సుఖసంతోషాలతో ఆనందదాయకంగా ఉండాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు

# గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా మార్చ్ 06)**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పులి రామక్క కుటుంబ సభ్యులను గౌడ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రామక్క మరణంతో కుటుంబం తీవ్ర దుఃఖంలో ఉండటంతో సంఘం సభ్యులు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా పులి రామక్క కుటుంబ సభ్యులైన పులి ఉప్పలయ్య, పులి వెంకన్నలను పరామర్శించి గౌడ యూత్ అసోసియేషన్ తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. సమాజంలో పరస్పర సహకారం, సహానుభూతి అవసరమని సంఘం సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ యువజన సంఘం సభ్యులు కప్పల అనిల్, కిషోర్, పానుగంటి రామకృష్ణ, పూజారి సందీప్, బొల్లికొండ రాజు, పానుగంటి అజయ్, కోల రంజిత్, సమ్మట చాణక్య, భీమగాని వేణు, మెరుగు నరేష్ పాల్గొన్నారు. అలాగే గౌడ కుల పెద్దమనుషులు పానుగంటి వీరస్వామి, సమ్మెట సాంబయ్య, బుర్ర జోగులు, పొన్నం వెంకన్న, పూజారి వెంకన్న తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గౌడ యూత్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 6 కోదాడ (చిలుకూరు)**
చిలుకూరు మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ నాలుగో కేంద్రాన్ని పరిరక్షణలో భాగంగా ఈరోజు పిల్లల పోషణ నిమిత్తం గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, హాజరు నమోదు, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు విద్యా కార్యక్రమాలు వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం గర్భిణీ స్త్రీలకు అందుతుందనే అంశాన్ని పరిశీలించార మరింత మెరుగుదలకు అవసరమైన సూచనలు చేశారు. పిల్లల ఆరోగ్యం, అభివృద్ధి విషయంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 2 వ వార్డు మెంబర్ షేక్ షాఖిర్ పాషా,అంగన్వాడి టీచర్లు నిర్మల, సిబ్బంది గర్భిణీ స్త్రీలు, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఉత్సాహంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి





**నేలకొండపల్లి మార్చి6 మీడియా టుడే**
తెలంగాణ ప్రభుత్వం తొంభై తొమ్మిది రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మొదటిరోజు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఉన్న కాగితాలు, చెత్తను తొలగించి పరిసరాలు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ నెల 15 తేది వరకు పది రోజులపాటు జరిగే కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ప్రతిజ్ఞ చేశారు.

## పెనుబల్లిలో జోరుగా అక్రమ ఇసుక దందా

**అధికారుల కనుసన్నల్లోనే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందా ?**

**పట్టించుకోని రెవిన్యూ పంచాయతీ పోలీస్ అధికారులు ?**

**పెనుబల్లి బ్రిడ్జి పునాదుల వద్ద గోతులు... బ్రిడ్జి కూలితే పరిస్థితి ఏంటి ?**

**అక్రమఅర్జనే ధ్యేయంగా అనుమాతులు లేని ఇసుక వ్యాపారం**







**చుంచుపల్లి మార్చ్ 6 (మీడియా టుడే):**
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ ఇసుక వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. ప్రతిరోజు 10 ట్రాక్టర్లు ద్వారా ఎస్పి ఆఫీస్ రోడ్డు మీదుగనే పట్టపగలు పదుల సంఖ్యలో కొత్తగూడెం పట్టణంలోకి అక్రమ ఇసుక వ్యాపారం రవాణా జరుగుతుంది. ఏ ఒక్క అధికారి కంటపడకుండానే ఈ అక్రమ ఇసుక వ్యాపారం జరుగుతుందా అని సందేహం వెలిబుచ్చుతున్న ప్రజలు. పాత కొత్తగూడెం నుండి చాతకొండ వెళ్లే మార్గమధ్యలో బ్రిడ్జి పునాదుల వద్ద భారీగా గోతులు తీసి ఇసుకను తోడుతున్నారు దీంతో బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉంది. బ్రిడ్జి కూలితే బాధ్యులెవరు? మాకు ఏమీ సంబంధమే లేనట్టుగా అధికారుల వ్యవహార తీరు ప్రజలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. పెనుబల్లి పంచాయతీ ఆఫీస్ ముందు నుండి వెళుతున్న ఎవరూ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. పెనుబల్లి గ్రామ పంచాయతీ మొట్టమొదటి పౌరురాలికి తెలిసే వెళ్తుందా అని సందేహం వెలిబుచ్చుతున్న ప్రజలు. పంచాయతీ సెక్రెటరీ ఇసుక రవాణా కొరకు వివరణ కోరగా మా అనుమతి లేకుండానే ఇసుక రవాణా జరుగుతుందని రెవిన్యూ వారికి తెలియజేసిన వారు పట్టించుకోవడంలేదని అన్నారు. ఎవరైనా రెవెన్యూ వారికి తెలియజేస్తే వస్తున్నాం అంటూ ముందస్తుగానే ట్రాక్టర్ యజమానులకు తెలియజేస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. అందరూ చూస్తుండగానే పట్టపగలు కొత్తగూడెం పట్టణంలోకి పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు దూసుకు వస్తున్నాయి. రోడ్లమీద పాదాచారులు వాహనదారులు ఈ ఇసుక ట్రాక్టర్ల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఏ ఒక్క అధికారికి కూడా ఈ అక్రమ ఇసుక రవాణా కనిపించడం లేదా అని ప్రజలు గుసగుసలాడుకు ంటున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట ఇస్తారా లేక అక్రమ ఇసుక రవాణా చేసే వారికి అధికారులు సహకరిస్తారా అన్నది ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రజలు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో అందరూ భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి06(మీడియా టుడే):** అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన––ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతి నిధులు, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. శుక్రవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రజా పాలన––ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి వివిధ శాఖలకు కేటాయించిన పనులను సమగ్ర ప్రణాళికతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్య ఆరోగ్య సేవల విస్తరణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన, 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో కోతులు, వీధి కుక్కల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ టాక్స్ వసూళ్లను పూర్తిచేయాలని, రహదారుల భద్రత కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుధ్యాన్ని పర్యవేక్షించడంతో పాటు విద్యార్థులకు అందించే భోజనంపై అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ప్రతిరోజూ నివేదికలు అందించాలని ఆదేశించారు. రైతులకు యూరియా ఎరువుల సమర్థ వినియోగంపై అవగాహన కల్పించాలని, బాల్య వివాహాల నిరోధానికి ప్రచారం చేపట్టాలని తెలిపారు. మహిళా సాధికారత కోసం మహిళా శక్తి క్యాంటీన్లు, మొక్కలు నాటడం, స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు వంటి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

# కత్రం చారిటబుల్ వైద్య సేవలు ప్రశంసనీయం


### బేతవోలులో ఆర్థో వైద్య శిబిరం విజయవంతం - 231 మందికి వైద్యసేవలు



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 6 కోదాడ (చిలుకూరు)**
కత్రం ఆరోగ్యసేవ" ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం చిలుకు మండలం బేతవోలు గ్రామంలో ప్రత్యేక ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నిర్వహించారు. బేతవోలు సర్పంచ్ నాగయ్య ఈ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో అన్నిదానాల్లోకి ఆరోగ్యదానమే మిన్న అన్నారు. సమాజంలో ఎంతో మంది ధనవంతులు ఉన్నా అందరిలోనూ సేవగుణం ఉండదని, కానీ కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ రెడ్డి సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నతంగా ఎదిగినా మూలాలను మరువకుండా తన చుట్టూ ఉన్న వారికి సేవ చేయడం ప్రశంసనీయమన్నారు. సామాజిక బాధ్యతగా ప్రజారోగ్యం కోసం కత్రం శ్రీకాంత్ రెడ్డి చేస్తున్న ఆరోగ్యసేవలు అభినందనీయమన్నారు. ఆయన సేవలను మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ వైద్యశిబిరంలో మొత్తం 231మంది వైద్య సేవలు పొందారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. శిబిరానికి వచ్చిన వారికి నిర్వాహకులు పళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్థో సర్జన్ డాక్టర్ పుట్టా వెంకటేష్, డాక్టర్ కావ్యశ్రీ, బేతవోలు ఉప సర్పంచ్ ఏడుకొండలు, కత్రం చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు రామాంజనేయులు, కత్రం ఆరోగ్య సేవ కో–ఆర్డినేటర్ గౌతం రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

### కొత్తగూడెం శాసనసభ్యుడు కునంనేనిసాంబశివరావు




**నేలకొండపల్లి మార్చ్6 మీడియా టుడే**
మండలంలోని భైరవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావుతో కలిసి ఆయన అమరజీవి సీతమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీతమ్మ ప్రజాసేవలో ముందుండేవారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని కొనియాడారు. ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఉప సర్పంచ్ ఆలేటి ఉమామహేష్, భద్రాజీ వేంకటేశ్వరరావు, బాలేబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాదిరలో ఆత్మ కమిటీ రైతులకు శిక్షణ కార్యక్రమం




**మీడియా టుడే మధిర:**
మండల కేంద్రంలోని మధిర రైతు వేదికలోఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి కోటేశ్వరావు ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ ఫార్మా అడ్వైజర్ కమిటీ సమీక్ష సమావేశం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమాసం లో ఆయన మాట్లాడుతూ ఆత్మ కమిటీ సభ్యులందరూ వ్యవసాయంలో నూతన టెక్నాలజీని రైతులు వద్దకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం రైతు శిక్షణ కార్యక్రమంలో ఏడిఏ విజయచంద్ర మాట్లాడుతూ వివిధ పంటలలో ఎరువులు ఎప్పుడు వేసుకోవాలి? ఎంత మోతాదులో వేసుకోవాలి నానో యూరియా మరియు నానో డిఏపి వల్ల పలు ఉపయోగాలు గూర్చి సమూలంగా వివరించారు. తరువాత మాదిర ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త అయిన రుక్మిణి దేవి మాట్లాడుతూ వరిలో ప్రస్తుతం ఉన్న వంగడాలు అపరాల్లో పలు వంగడాలు గురించి వివరించారు. ఎంటమాలాజీ శాస్త్రవేత్త నాగస్వాతి మాట్లాడుతూ పంటల్లో చీడ పీడలు నివారణ వాటిని ఎలా తట్టుకోవాలి సాయిల్ హెల్త్ కార్డు యొక్క ఉపయోగం వాటి ప్రాధాన్యతను గురించి తెలిపారు. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ప్రస్తుతం ఉన్న పథకాలు రాయితీల గురించి ప్రతి ఒక్క రైతు తెలుసుకొని శాస్త్రవేత్తలు చెప్పే ఉపయుక్తమైన మెలకువలు పాటించి అధిక దిగుబడి వచ్చే విధంగా సాగు చేసుకోవాలన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ప్రధానంగా డ్రోన్ల విశిష్టత, వాటిని ఎలా ఉపయోగించుకోవాలనే దాని పైన డెమో వేసి చూపించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, ఇంకా ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మూడు మండలాల ఏవోలు, మధిర మండలం ఏ ఈ ఓ లు ,రైతులు తదితరులు పాల్గొన్నారు

# వీడ్కోలు సమావేశం




**రాయికల్–మీడియా టుడే–మార్చి 6:**
రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదో విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పన్ని గేమ్స్ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు పాఠశాలతో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని... తల్లిదండ్రులకు, మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, అప్సర్, వెంకటేష్, రజిత, సంజన, మంజుల, స్రవంతి, కవిత, అనూష, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాల నిర్వహణలో నిర్లక్ష్యం



**రాయికల్-మీడియా టుడే-మార్చి 6:**
రాయికల్ పట్టణంలో వీధి దీపాల నిర్వహణలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని ఒకటవ వార్డులోని క్లబ్ రోడ్డులో రాత్రి 7గంటలు అయిన వీధి దీపాలు వెలగడం లేదు. దీని వల్ల ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రాంతంలో పాములు తేళ్లు అధికంగా సంచరిస్తాయి. చీకటిలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కావున సకాలంలో వీధి దీపాలు వెలిగించాలని అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు.

## దేశాన్ని ప్రేమించండి - సమాజానికి సేవ చేయండి

**టాస్క్-సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 06**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్-సిఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు,ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ..దేశాన్ని ప్రేమించండి -సమాజానికి సేవ చేయండి,"మీరు నాకు రక్తం ఇస్తే - నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను"అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం యువతను ఉద్యమంలోకి తీసుకొచ్చిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని,దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహానేతల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అగ్రగణ్యుడని,ఆయన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తి భారత యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు, "నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్" ద్వారా దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చారని, ఆయన ఆశయాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని,దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నేతాజీ చూపిన మార్గంలో నడవాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు.అలాగే మిత్ర ఫౌండేషన్ వారు తమ ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి పట్టణ కేంద్రంలో తమ సేవా కార్యక్రమాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ విజయవంతంగా తమ 100 కార్యక్రమాలు పూర్తి చేసుకొని యువతకు స్ఫూర్తిగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని మిత్ర ఫౌండేషన్ కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ ఫౌండేషన్ సభ్యులకు తన అభినందలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి,అధ్యక్షులు కుకుడాల శ్రీకాంత్ నేత మరియు మిత్ర ఫౌండేషన్ సబ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువకులు స్వయం ఉపాధిలో రాణించాలి: టాస్క్- సిఓఓ సుంకిరెడ్డి



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 06**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని కళ్యాణ్ నగర్ కాలనీలో నూతన కార్ డెకార్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికిఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్- సిఓఓ రాఘవేందర్ రెడ్డిముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగామాట్లాడుతూ..యువకులు ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు,చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలు కూడా క్రమంగా పెద్ద స్థాయికి చేరుకుని అనేక మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతాయని తెలుపుతూ,నూతనంగా ప్రారంభించిన కార్ డెకార్స్ వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నూతన కార్ డెకార్స్ యజమాని వెంకటేష్ యాదవ్,వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియాజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతోపాటు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులతో విద్యార్థుల్లో పరిశోధనాత్మక అవగాహన

**తెలంగాణ దేవాలయాల నిర్మాణాల్లో సైన్స్ - రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం**



నేలకొండపల్లి మార్చ్ 6 మీడియా టుడే
తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల నిర్మాణాలలో సైన్స్ (శాస్త్రీయ విజ్ఞానం) దాగి ఉందని ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ సూర్యనారాయణ అన్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. "ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్: ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బిహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్-2026" అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే ఈ జాతీయ సదస్సుకు ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకీరుల్లా ముఖ్యఅతిథిగా హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. విశిష్ట అతిథిగా ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా హైదరాబాద్ బివిఆర్ఐటి మహిళ ఇంజనీరింగ్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తోటకూర రమేష్ లు హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. సదస్సుల వల్ల విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే పరిశోధన పట్ల అవగాహన కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సు సావనీరును ఆవిష్కరించారు. భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో తెలంగాణలోని దేవాలయాలు, చారిత్రక కట్టడాలలో సైన్స్ యొక్క ప్రాధాన్యత గురించి తెలుసుకోవచ్చన్నారు. అనంతరం రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభ వేడుకలో ప్రధాన వక్తగా హాజరైన ప్రొఫెసర్ సూర్యనారాయణ "తెలంగాణ వాస్తుశిల్పంలోని వైజ్ఞానిక అద్భుతాలు" అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రాచీన మధ్యయుగాల్లో అనేక దేవాలయాలు, చారిత్రక కట్టడాలు నిర్మాణం జరిగిందన్నారు. ఈ నిర్మాణాలలో మన పూర్వీకులు ఉపయోగించిన సైన్స్ అమోఘమైనదన్నారు. ముఖ్యంగా తెలంగాణలో కాకతీయులు, కుతుబ్ షాహీలు, ఆసఫ్ జాహీల కాలంలో అనేక నిర్మాణాలు జరిగాయన్నారు. ప్రధానంగా రామప్ప దేవాలయం ఇటీవల కాలంలో యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిందన్నారు. రామప్ప దేవాలయ నిర్మాణం భూకంపాలు వచ్చిన తట్టుకునే విధంగా సాండ్ బాక్స్ టెక్నాలజీని వినియోగించారన్నారు. ఈ నిర్మాణంలో నీటిలో తేలియాడే ఇటుకలను వాడారన్నారు. ఇది నాటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనం అన్నారు. అదేవిధంగా దేవాలయాల నిర్మాణాలలో విద్యుత్ అయస్కాంతాన్ని వాడకం, గర్భగుడిలోని విగ్రహాల కింద రాగి రేకులను వాడడం వల్ల దేవాలయాలలోకి ప్రవేశించినప్పుడు మెదడులోని న్యూరాన్స్ ను ప్రభావితం చేయడం వల్ల మానసిక శాంతి కలుగుతుందన్నారు. ఐఐటీ హైదరాబాద్ కు చెందిన మరొక ప్రధాన వక్త ప్రొఫెసర్ జ్యోతి రంజన్ మొహంతీ మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణాలలో ధ్వని, కాంతి ప్రధాన పాత్ర పోషించాయన్నారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి వెంకటేశ్వరరెడ్డి, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రమేష్ ఇతర అధ్యాపక బృందం, వివిధ విశ్వవిద్యాలయాల నుండి వచ్చిన ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మందులపై జిఎస్టి నీ ఎత్తివేయాలి టీఎంఎస్ఆర్యు డిమాండ్



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
శుక్రవారం రోజు తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సింధు హోటల్లో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీఎంఎస్ ర్ యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్, సిహెచ్ భాను కిరణ్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ల వల్ల ఉద్యోగ భద్రతకు తీవ్ర విఘాతం కలుగుతుందని , సంగం పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కును హరిస్తుందని, సేల్స్ ప్రమోషన్ యాక్ట్ 1976 ను నిర్వీర్యం చేయడం వల్ల మెడికల్ రిప్స్ అనేక హక్కులు కోల్పోతున్నారని, మందులపై జిఎస్టి పూర్తిగా ఎత్తివేయాలని, మందులు ధరలను సామాన్యులకు అందుబాటులో ఉంచాలని, నకిలీ నాసిరకమైన మందులను అరికట్టాలని ,ఆన్లైన్ లో మందుల అమ్మకాల నిలిపివేయాలని, ప్రభుత్వ రంగంలోని మందుల కంపెనీ లను పునరుద్ధరించి మందుల ఉత్పత్తిని ప్రారంభించాలని, సేల్స్ లక్ష్యాల పేరిట ఉద్యోగులపై వేధింపులు, భయపెట్టే చర్యలను యాజమాన్యాలు నిలిపివేయాలని, గాడ్జిట్లు యాప్ల ద్వారా నిఘా ట్రాకింగ్ చేసే ఉద్యోగుల గోప్యతకు భంగం కలిగించే చర్యలను ఆపాలని, సమాజ ఆరోగ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న మెడికల్ అండ్ సేల్స్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం యాజమాన్యాలు వెంటనే పరిణలోకి తీసుకొని చర్చల ద్వారా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు . మార్చి 7 ,8 తేదీల్లో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ రాష్ట్ర ఆరో మహాసభలు తెలంగాణ చౌరస్తాలోని శివం ఫంక్షన్ హాల్ లో జరుగు తున్నాయని మహాసభలకు జిల్లాలోని ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయవాదులు సహకరించాలని విజ్ఞప్తి చేశారుసిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని, మందుల దరలపై నియంత్రణ విధించాలని, నాసిరకమైన మందులను అరికట్టి ప్రజలకు అవసరమైన అన్ని రకాల ప్రాణాంతక రోగాల మందులను జీఎస్టీ జీరో పెర్సెంట్జ్ కి తగ్గించాలని , బహుళ జాతి కంపెనీల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ రాజ్ భట్ ,ఉప ప్రధాన కార్యదర్శి ఏ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు గుండా శ్రీనివాస్ , వి శ్రీనివాస్ ,రాష్ట్ర కోశాధికారి దుర్గాప్రసాదరావు, స్పెషల్ ఇన్విటీ పీ వియస్ ఏ.ప్రసాద్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున్ ,శోభన్ యాదవ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుల కిల్లే గోపాల్ ,కమరలి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# ఘనంగా ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక ప్రారంభం



**మీడియా టుడే మధిర:**
ప్రజా శ్రేయస్ కు ప్రజా ప్రభుత్వం అందించిన పథకాలను క్షేత్రస్థాయిలో నిలిచే విధంగా ప్రజలకు తెలపాలనే సదుద్దేశంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను సంబంధిత అధికారులు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ రమణ రాథోడ్ హాజరై కళాశాల ఆవరణలోని గాంధీ మరియు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలను సమర్పించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రమణ రాథోడ్ మాట్లాడుతూ కళాశాల యొక్క అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కళాశాల యొక్క కాంపౌండ్ వాల్ కోసం 80 లక్షల మంజూరు చేశారని అదేవిధంగా అదనపు తరగతి గదులు కొరకు రెండు కోట్ల రూపాయలు విడుదల చేయటం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల అభివృద్ధి కొరకు మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తాను కూడా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి చెందారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవీందర్ రెడ్డి ప్రసంగిస్తూ కళాశాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అందిస్తున్న సహకారానికి రమణ రాథోడ్ కళాశాల అభివృద్ధి పట్ల చూపిస్తున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి అరుణ, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఇందిరా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి సుజాత, అధ్యాపకులు కే రామకృష్ణ, డాక్టర్ వేమ నాగరాజు, కే వెంకటేష్, పి లక్ష్మినారాయణ, పి శ్రీనివాసరావు, ఎస్ కే ఇమ్రాన్, ఎస్ జ్యోతి ,ఎం హారిక, బి మాధురి, విద్యార్థినీ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 06**
మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు కృషి చేయాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ రత్నమాల మాట్లాడుతూ,,బాల్యవివాహాలు చేయొద్దని కోరారు. కల్వకుర్తిలో కల్వకుర్తి మున్సిపల్ చైర్పర్సన్ రిజర్వేషన్లు భాగంగా జనరల్ వచ్చినప్పటికీఒక బీసీ మహిళనైన నాకు కల్వకుర్తి మున్సిపాలిటీకి తొలి మహిళా చైర్ పర్సన్ గా ఎన్నిక చేయడానికి సహకరించిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తోపాటు ప్రజాప్రతినిధులకు,నాయకులకు,కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళలు విద్యారంగాలలో ఉద్యోగ రంగాలలో వారు నైపుణ్యం కనబరిచి వ్యక్తులుగా కాకుండా మహిళ శక్తులుగా ఎదగాలని ఈ సందర్భంగా చైర్పర్సన్ కోరారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు, మహిళా నాయకురాలు,మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల చేయూతతో స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి:

### -రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 06 :**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.మాసాబ్ ట్యాంక్ లోని చాచా నెహ్రూ పార్క్ లో జీహెచ్ఎంసీ పరిధిలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని మంత్రి శుక్రవారం ప్రారంభించారు.కార్యక్రమానికి ముందు భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, వార్డులు, మున్సిపాలిటీల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ఈ 99 రోజుల కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 వేల గ్రామాలు, వార్డులు, మున్సిపాలిటీల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాల కియోస్క్ లను మంత్రి ప్రారంభించారు. ఇళ్లలో పాడైపోయిన టీవీలు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఇళ్లలోనే ఉంచకుండా ఈ కేంద్రాలకు తీసుకువచ్చి రీసైక్లింగ్ చేయాలని ప్రజలకు సూచించారు.అలాగే 1500 చదరపు గజాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన అద్దాల లైబ్రరీని ప్రారంభించారు. స్థానిక ప్రజల్లో పఠన అలవాటును పెంపొందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హైదరాబాద్ గ్రంథాలయ సమితి చైర్మన్ కె. ఉపేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన , గోల్కొండ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి, అదనపు కమిషనర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి చర్యలు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 6, 2026:**



ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్ కుమార్, 3వ వార్డు కౌన్సిలర్ అంబటి శంకర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి లలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయడం జరుగుతుందని, వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సి సి రోడ్లు, మరుగు కాలువలు, త్రాగునీటి కొరకు బోర్ వెల్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుకు 15 లక్షల రూపాయల చొప్పున అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలపై పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. శంకుస్థాపన చేసిన కార్యక్రమాల పనులను ప్రారంభించి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను ఓపికగా ఆలకించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, మహిళల ఆర్థిక అభివృద్ధ దిశగా రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, అర్హత గల మహిళలకు వచ్చే విడతలో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగు తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నగర అభివృద్ధి, డి ఎం ఎంటి, సి ఎస్ ఆర్ నిధుల ద్వారా చెన్నూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసి మోడల్ టౌన్ గా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యులను చేయడం జరుగుతుందని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని, ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. సి సి రోడ్లు, మురుగు కాలువల పనులను వేగవంతం చేస్తామని, చెన్నూర్ లో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అందరిచే ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేయించారు.చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో 50 లక్షల రూపాయల నిధులతో ఫంక్షన్ హాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ కోత్వాల్ గూడలో ఎకో పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



రాజేం రాజేంద్రనగర్ కోత్వాల్ గూడ లో ఎకో పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డిశంషాబాద్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కొత్వాల్ గూడ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రంఎకో పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసంమే పనిచేస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు పనిగట్టుకుని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను అడ్డుకొనే కుట్రలు చేస్తుందని దుయ్యబట్టారు. శంషాబాద్ ప్రాంతం ప్రపంచంలోని అభివృద్ధిని చెందిన నగరాలతో పోటీపడి స్థాయికి అభివృద్ధి జరుగుతుందని జోష్యం చెప్పారు. గుజరాత్ లోని సబర్మతి నదికి తీసుకొని విధంగా తెలంగాణలోని మూసినిదిని అభివృద్ధి చేసేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుంటే కొందరు దుష్టశక్తులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారుద్రనగర్ నియోజకవర్గంలోని కొత్వాల్ గూడ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రంఎకో పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసంమే పనిచేస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు పనిగట్టుకుని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను అడ్డుకొనే కుట్రలు చేస్తుందని దుయ్యబట్టారు. శంషాబాద్ ప్రాంతం ప్రపంచంలోని అభివృద్ధిని చెందిన నగరాలతో పోటీపడి స్థాయికి అభివృద్ధి జరుగుతుందని జోష్యం చెప్పారు. గుజరాత్ లోని సబర్మతి నదికి తీసుకొని విధంగా తెలంగాణలోని మూసినిదిని అభివృద్ధి చేసేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుంటే కొందరు దుష్టశక్తులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## స్నేహితుని వివాహానికి వెళుతూ మృత్యు ఒడిలోకి

**ఇద్దరు యువకుల దుర్మరణం - చాకుంట ఎక్స్ రోడ్డులో రోడ్డు ప్రమాదం**

**ఇద్దరు స్నేహితుల మృతితో రుక్మాపూర్ లో విషాదఛాయలు**





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, మార్చి 06 :**
ఇద్దరు ప్రాణ స్నేహితులు కలిసి వారి స్నేహితుని వివాహానికి వెళుతుండగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం సంభవించి ఇద్దరు ప్రాణ స్నేహితులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మనుషులను కలిసి వేస్తుంది.. ఈ మేరకు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు చాకుంట ఎక్స్ రోడ్డు వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో తల నుజ్జు నుజ్జు అయి మృతి చెందారు. ఈ మేరకు రుక్మాపూర్ గ్రామానికి చెందిన చిలుక రాజేశం కుమారుడు చిలుక ప్రదీప్ కుమార్ (24) తాటికొండ ఒదయ్య కుమారుడు సాయికిరణ్ (24) లు ఇద్దరు ప్రాణ స్నేహితులు. చొప్పదండి మండల పరిధిలోని చాకుంట గ్రామంలోని తన స్నేహితుని వివాహానికి వీరు ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనం టిఎస్ 08 ఎఫ్ ఎఫ్ 6269 గల దానిపై చాకుంట గ్రామానికి రుక్మాపూర్ నుండి బయలుదేరారు. కరీంనగర్ నుండి ధర్మారం వైపు వెళ్తున్న టిప్పర్ నంబర్ టీఎస్ 15 యు ఏ 1818 గల వాహనం వేగంగా వచ్చి ద్విచక్ర వాహనానికి వెనుక వైపు నుండి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు యువకులు కింద పడిపోయారు. అదే సమయంలో వారి తలలపై నుండి లారీ పోవడంతో ఆ ఇద్దరి స్నేహితుల తలలు నుజ్జు నుజ్జు కావడంతో ఆ ప్రాణ స్నేహితులు ఇద్దరు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. స్నేహితుని వివాహానికి వెళుతూ ఇద్దరు మృత్యువాత పడడంతో ఆ రెండు కుటుంబాలలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతి చెందిన సంఘటన వద్ద మృతుల బంధువులు చేసిన ఆర్తనాదాలు పలువురిని కంఠతడి పెట్టించాయి. బంగారు భవిష్యత్తు ఉన్న ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పలువురు కంటతడి పెట్టారు. సంఘటన స్థలానికి ఎస్సై నరేష్ రెడ్డి చేరుకొని మృతులను పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు చిలుక ప్రదీప్ కుమార్ తండ్రి చిలుక రాజేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఈ సంఘటన జరగడంతో రుక్మాపూర్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. టిప్పర్ డ్రైవర్ ధర్మారం మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన సాయవేణి ప్రవీణ్ గా గుర్తించినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు.

**..సంతాపం తెలిపిన ఎమ్మెల్యే..**

రుక్మాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు చిలుక ప్రదీప్ కుమార్, తాటికొండ సాయి కిరణ్ లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం సంతాపాన్ని తెలిపి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ రోడ్డు ప్రమాదం దురదృష్టకరమని మంచి భవిష్యత్తు ఉన్న యువకులు మరణం చెందడం కలిసి వేస్తుందని అన్నారు.

## అక్రమ క్రెషర్ అని తప్పుడు ప్రచారం చేయడం సరికాదు కుమర్

**బిఅర్ఎస్ పార్టీ చేస్తున్న డ్రామలు ప్రజాలు చూస్తున్నారు - జల్ పల్లి నరేందర్**

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మర్చి 6**

శంషాబాద్ కొత్త వాల్ గూడ లో అక్రమ క్రసింగ్ నడుస్తున్నట్లు బిఆర్ఎస్ నిజ నిర్ధారణ బృందం నిన్న పరిశీలించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి క్రషర్ మిషన్ అక్రమంగా నడిపిస్తున్నారంటూ నిన్న బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు... ఈరోజు తిరుమల క్రషర్ మిషన్ యజమాని కుమార్ రాజు ఖండించారు... రాఘవ క్రిషన్ మిషిన్ పేరుతో నడిపిస్తున్నామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇక్కడ ఎలాంటి క్రషర్ మిషన్లు పని చేయట్లేదు ఎన్సిసి (టీజజ)కాంట్రాక్టర్స్ రోడ్లు అడుగవున్న రాళ్లను పగలకొట్టినా రాళ్ళను మా క్రషర్ చేసి గవర్నమెంట్ కు రోడ్లకు ఉపయోగిస్తున్నామని ఆయన తెలిపారు. మేము దళితుల దగ్గర భూమి లాక్కొని క్రషింగ్ మిషన్ పెట్టామని నిన్న బి ఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు తప్పు మేము రైతుల దగ్గర లీజు తీసుకొని నడిపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రాఘవ కన్స్ట్రక్షన్ కంపెనీ వారు తిరుమల క్రషర్స్ దగ్గర



కొనుగోలు చేస్తుందని కుమార్ రాజా తెలిపారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గాని మాకు గాని ఎలాంటి సంబంధం లేదని కుమార్ రాజు .వెల్లడించారు. దీనికి కొంత మంది రైతులు మాట్లాడుతూ మాకు సంబంధించిన భూమిని ఇందిరా గాంధీ ప్రభుత్వం ఉన్నప్పుడు మాకు పట్టాలు ఇచ్చింది ఆ భూమిలో వ్యవసాయం చేస్తే ఏం మిగలకపోవడంతో మేము కుమార్ రాజాకి లీస్ కి ఇచ్చామని రైతులు తెలిపారు.

## హుజురాబాద్ స్పోర్ట్స్ గ్రౌండ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**తనుగుల చెక్ డ్యామ్ నిర్మించాలి - సిర్సపల్లి డంపు యార్డ్ ప్రతిపాదన రద్దు చేయాలి**

**కల్వల ప్రాజెక్ట్ పూర్తి చేయాలి- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , , మార్చి 06 :**
శుక్రవారం కరీంనగర్‌లో జరిగిన ప్రజా పాలన సన్నాహక సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని పలు ముఖ్యమైన డిమాండ్లు చేశారు. హుజురాబాద్‌లో నిర్మాణంలో ఉన్న స్పోర్ట్స్ గ్రౌండ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యువతకు క్రీడా సదుపాయాలు కల్పించేందుకు ఈ గ్రౌండ్ అవసరమని తెలిపారు.హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామం వద్ద ప్రతిపాదించిన డంప్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంప్ యార్డ్ వల్ల కాలుష్యం పెరిగి రైతులు, ప్రజలకు నష్టం జరుగుతుందని అన్నారు.శంకరపట్నం మండలంలోని కల్వల ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి వీణవంక మండల రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే జమ్మికుంట మండలం తనుగుల వద్ద మానేరు వాగుపై ఉన్న చెక్ డ్యామ్‌ను మళ్లీ నిర్మించాలని, ఇసుక



మాఫియా ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇల్లు ఎమ్మెల్యే కోటాలో ఇండ్లు ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే నాగంపేట--బూజునూరు, నాగంపేట--రాచపల్లి రోడ్లు మరియు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు వీణవంక మండల కేంద్రం లో డబుల్ రోడ్డు మధ్యలో పని ఆగిపోయింది అని వెంటనే రోడ్డు పని పూర్తి చెయ్యాలి అని కోరడం జరిగింది కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గారికి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చెయ్యాలి అని మరియు పెడింగ్ లో ఉన్న పనులను పూర్తి చెయ్యాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది

మీడియా టుడే
శనివారం,మార్చి 7, 2026

# పట్టణ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

**ఘనంగా ప్రజా పాలన ప్రగతి వేడుకలు**

**మున్సిపల్ కమిషనర్ రాయలింగు**



**మందమర్రి మార్చి 06**

పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణ పరిసర ప్రాంతాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ రాయలింగు వెల్లడించారు. మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడుతూ, 99 రోజులపాటు జరగబోయే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు పారదర్శక పాలనను అందించడం లక్ష్యంగా సాగుతుందన్నారు. పట్టణంలోని పారిశుద్ధ్యం తాగునీరు రహదారులు కాలువలు వీధి దీపాల అభివృద్ధి పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతనికి ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని, క్లీన్ అండ్ గ్రీన్ మందమర్రిగా తీర్చిదిద్దేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి.రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్లు ఈ.రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ.సమీర్, జూనియర్ అసిస్టెంట్లు వి.వసంత్, బి.ప్రదీప్, వినయ్ సామ్యూల్, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం. గోపి కృష్ణ, ఇన్‌చార్జ్ టియంసి. ఎ.రఘురాం మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడాకారుల ప్రతిభకు వేదిక

**అర్హత సాధించిన టీంలకు అంబేద్కర్ స్టేడియంలో క్రీడా పోటీలు షురూ**



**ఉమ్మడి కరీంనగర్**

ఖేలోఇండియాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తలపెట్టిన ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం కరీంనగర్ పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో వివిధ క్రీడా పోటీల్లో అర్హత సాధించి, విజేతలుగా నిలిచిన టీంలకు పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ , రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి , నగరపాలక సంస్థ మేయర్ డిప్యూటీ మేయర్ కోలగని శ్రీనివాస్, సునీల్ రావు , కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ ప్రోగ్రాంకు హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవన శైలిలో క్రీడలు ఒక భాగమని, క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకునే కాకుండా, మానసిక సమస్యలను దూరం చేస్తాయన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. క్రీడలు క్రమశిక్షణ, బృందస్ఫూర్తి, చెట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాలు, వ్యూహరచన నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన అలవాడేలా చేస్తాయన్నారు. భేటీ ఈ ఆధునిక కాలంలో విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే అవసరం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఈ క్రీడా పోటీలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ముఖ్యంగా యువతకు ఇదొక మంచి వేదిక అయిందన్నారు. పార్లమెంట్ పరిధిలో నిర్వహించే వివిధ క్రీడలకు మంచి రెస్పాన్స్ వచ్చిందని, అసెంబ్లీ స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచి అర్హత సాధించిన సాధించిన జట్టులకు పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంటు స్థాయిలో విజేతలుగా నిలిచే మొదటి, రెండవ స్థానం పొందిన టీం లకు ఈనెల 8 న బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, కార్పొరేటర్ లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, కేపీ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్ , తాటి ప్రభావతి, పెద్దపల్లి శ్రీలేఖ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుజ్జశ్రీనివాస్, ఎర్రం మహేష్, కరండ్ల మధుకర్, తణుకు సాయి కృష్ణ, శ్రవణ్, విమల్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలు

**మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ దాకా 99 రోజులు వివిధ కార్యక్రమాలు**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - చందుర్తిలోని ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య నిపుణల వైద్య సేవలు ప్రారంభం**

**చందుర్తి, వేములవాడ పట్టణంలో ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ, కార్యక్రమాలు - హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్లా జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, మార్చి 06 :**

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ దాకా చేపట్టనున్న కార్యక్రమానికి చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీకారం చుట్టారు. చందుర్తిలోని ఆసుపత్రిలో శుక్రవారం జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, పిల్లల,కంటి, దంత, ఎముకల వైద్య నిపుణుల వైద్య సేవలను ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం చందుర్తిలోని కేజీబీవీ విద్యార్థులకు హెచ్ పీవీ వ్యాక్సిన్, పరీక్షల సమయంలో ఒత్తిడి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీపీఆర్ పై అవగాహన కల్పించి, ఎలా చేయాలో విద్యార్థులతో చేయించారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య, కంటి పరీక్షలు చేశారు. అలాగే చందుర్తి, వేముల వాడలో పారిశుద్ధ్య, ఇతర పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, వాటి పై ప్రజలను చైతన్య పరచాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల ప్రజలకు ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కింద ఆరు విభాగాల్లో స్పెషలిస్ట్ వైద్యుల ఆద్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. విద్యాలయాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, విద్య అందుతుందని, వారికి ఇప్పటికే కాస్మోటిక్, డైట్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని వెల్లడించారు. ఇప్పుడు విద్యార్థులకు వైద్య పరిక్షలు చేయిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశలో కలలు కనాలని.. వాటిని ఇష్టంతో మంచిగా చదివి సాకారం చేసుకోవాలని సూచించారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేశారని తెలిపారు. దానికోసం స్థల సేకరణ జరుగుతుందని చెప్పారు. ఈ విద్యాలయంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. యువత కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ప్రారంభించిందని విప్ తెలిపారు. చందుర్తి గ్రామంలో మొత్తం 67 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, 803 మందికి రూ. 500 లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, 135 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, 363 మంది రైతులకు రుణ మాఫీ చేశామని, 980 మంది రైతులకు రైతు భరోసా అందించామని, గృహ జ్యోతి 845 మందికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నా మని వెల్లడించారు. 43 మందికి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద ఏడాదిలో చెక్కులు అందించామని వెల్లడించారు. ఇంకా అర్హులు ఉంటే పథకాలు అందిస్తామని తెలిపారు. త్వరలో నూతన పెన్షన్లు ఇస్తామని చెప్పారు. వేములవాడ పట్టణంలో కోరుట్ల బస్సు స్టాండ్ మార్గంలో రోడ్డు పూర్తి చేశామని తెలిపారు. రూ. 47 కోట్లతో శ్రీ రాజ రాజేశ్వర ఆలయం నుంచి మూల వాగు వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు చేయిస్తున్నామని వెల్లడించారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం వసతులు కల్పించామని పేర్కొన్నారు. జిల్లాలోని కార్మిక, ధార్మిక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళు తున్నామని తెలిపారు. మర్రిపల్లి ప్రాజెక్ట్, కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ పనులు, కాలువ నిర్మాణ పనులు, ఇతర సాగు నీటి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. వేములవాడ నుంచి కోరుట్ల రోడ్డును హ్యామ్ కింద రూ. 160 విస్తరించను న్నామని విప్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 628 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 7,020 మందికి రూ. 500 లకే సిలిండర్ ఇస్తున్నా మని, 3,003 మందికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేశామని, 1,200 మందికి రైతులకు రుణమాఫీ చేశామని, 3,722 రైతు భరోసా మంజూరు చేశామని వెల్లడించారు. 7,147 కుటుంబాలకు గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ అందుతుందని వివరించారు. 80 మంది రైతులకు సన్న వడ్ల బోనస్ అందిందని తెలిపారు. ఏడాది కాలంలో 653 మందికి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద చెక్కులు అందించామని వెల్లడించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని విప్ పిలుపు నిచ్చారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక మార్చి 3 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి .. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల ప్రణాళిక ప్రకటించారని వెల్లడించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టల్స్ లోపల, బయట పరిశుభ్ర పనులు చేయాలని, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయాలని, డంపింగ్ యార్డ్ పూర్తి స్థాయిలో వినియోగించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో వివిధ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందని వెల్లడించారు. చందుర్తి మండలానికి కేటాయించిన మహిళా సమాఖ్య భవనాలను జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. యువతకు జాబ్ మేళాలు నిర్వహించి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఫార్మర్స్ రిజిస్ట్రీ కింద జిల్లాలోని రైతులు తమ వివరాలు వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీన ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామసభ ఉంటుందని వెల్లడించారు. విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం కీలకమని స్పష్టం చేశారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రత్యేక వైద్య నిపుణుల ఆద్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేయిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏమైనా పెద్ద అనారోగ్య సమస్య ఉంటే వేములవాడ ఏరియా ఆసుపత్రి, జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రి లో వైద్యం, మందులు అందిస్తామని వెల్లడించారు. విద్యార్థులు పోషకాహారం తీసుకోవాలని, అన్నంతోపాటు అన్ని కూరలు తినాలని సూచించారు. పదో తరగతి, మిగితా తరగతుల విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకొని దానికి అనుగుణంగా చదవాలని.. రాయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, మంచి స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు, మహిళా సంఘాల సభ్యులు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెల్త్ ప్రొఫైల్ లో భాగంగా వైద్య పరిక్షలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. వేములవాడలో ఇందిరమ్మ ఇళ్లు త్వరితగతిన పూర్తి చేసి, ఉగాదికి గృహ ప్రవేశం చేసేలా చూడాలని, పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, చందుర్తి సర్పంచ్ పులి సత్యం, ఆసిరెడ్డిపల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశం,డీఆర్డీఓ గీత, చందుర్తి మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, చందుర్తి వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ్, తహసీల్దార్లు భూపతి, జయంత్ కుమార్, జీసీడీఓ పద్మజ, ఎంపీడీఓ రాధ, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# గోవిందారం గ్రామంలో ప్రజ పాలన ప్రగతి ప్రణాళిక 99

**మేడిపల్లి మార్చ్ 6**

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం గోవిందారం గ్రామంలో సర్పంచ్ శ్రీమతి ఉమారాణి దేవయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల బాగంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని వివరించడంతో పాటు, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు. ఈ ర్యాలీలో గ్రామ ప్రజలు, యువత, మహిళా సంఘాల మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధి మరియు పరిశుభ్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అందరూ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బింగి స్వామి పారిశుద్ధ్య శాఖ మంత్రి కుంట వెంకటేష్ వార్డు సభ్యులు తోట అనిల్ సత్తమ్మ శకుంతల గ్రామైక్య సంఘ అధ్యక్షురాలు లావణ్య ఏఎన్ రాధ ఎంఎలుఎచు మాధురి ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్. లావణ్య గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు..




ఈరోజు గోవిందారం గ్రామంలో సర్పంచ్ శ్రీమతి ఉమారాణి దేవయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల బాగంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని వివరించడంతో పాటు, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు. ఈ ర్యాలీలో గ్రామ ప్రజలు, యువత, మహిళా సంఘాల మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధి మరియు పరిశుభ్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అందరూ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బింగి స్వామి పారిశుద్ధ్య శాఖ మంత్రి కుంట వెంకటేష్ వార్డు సభ్యులు తోట అనిల్ సత్తమ్మ శకుంతల గ్రామైక్య సంఘ అధ్యక్షురాలు లావణ్య ఏఎన్ రాధ ఎంఎలుఎచు మాధురి ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్. లావణ్య గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు..

# మెట్పల్లి మున్సిపల్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**మెట్పల్లి మార్చ్ 6**

జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 6 మార్చ్ నుండి 15 జూలై వరకు పురపాలక పరిధిలోని అన్ని వార్డులలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఇప్పి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 11 30 నిమిషాలకు మున్సిపల్ ఆఫీసు వద్ద ప్రారంభించారు చావిడి వరకు ర్యాలీ తీసి చావిడి ఏరియా వద్ద ప్రతిజ్ఞ నిర్వహించారు కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడ్డా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబద్రి వైస్ చైర్మన్ నవీన్ ఓంకారి మరియు మున్సిపల్ వార్డు సభ్యులు మెప్మా విభాగం మహిళా సంఘ సభ్యులు




రిసోర్స్ పర్సన్స్ (గ్రా)లు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అంత డొల్ల

**99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ప్రచార కార్యక్రమమే**

**రైతులు, యువత సమస్యలను ప్రస్తావించిన సిద్దిపేట ఎమ్మెల్యే**

**ప్రభుత్వ హామీలు అమలు కాలేదని ఆరోపణలు- రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు**



**హైదరాబాద్, 6 మార్చి :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' పేరుతో అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్రోగ్రామ్‌పై బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమం ప్రజలకు ప్రయోజనం కలిగించేదిగా కాకుండా కేవలం ప్రచార కార్యక్రమంగా మాత్రమే నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నర సంవత్సరాలు గడిచిపోయినా ప్రజలకు గణనీయమైన అభివృద్ధి కనిపించలేదని ఆయన వ్యాఖ్యానించారు. రెండున్నరేళ్ల పాలనలో చేసిన పనులేమీ లేకపోవడంతో ఇప్పుడు 99 రోజుల ప్రణాళిక పేరుతో మరో కార్యక్రమానికి తెరలేపారని హరీష్ రావు విమర్శించారు. గతంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి లక్షల సంఖ్యలో దరఖాస్తులు స్వీకరించినప్పటికీ అవి ఇంకా పరిష్కారం కాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కొత్త కార్యక్రమాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. రైతుల సమస్యల విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని హరీష్ రావు ఆరోపించారు. కోతల కాలం వచ్చినప్పటికీ రైతు భరోసా అమలు కాలేదని, గత సీజన్‌కు సంబంధించిన పంట బోనస్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. అంతేకాకుండా యూరియా సరఫరా విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులను నమ్మించి మోసం చేశారని ఆయన ఆరోపించారు. యువతకు ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకోలేదని హరీష్ రావు పేర్కొన్నారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత యువతను నిరాశపరిచారని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి చివరకు అది 'జాబ్‌లెస్ క్యాలెండర్'గా మారిందని విమర్శించారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఇతర కార్యక్రమాల పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో కూడా పరిస్థితి మెరుగుపడలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల్లో సరైన మందులు లేవని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోతు న్నాయని, గ్రామాల్లో పారిశుద్ధ్యం కూడా దెబ్బతిన్నదని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ వంటి సాధారణ బాధ్యతలను కూడా పెద్ద కార్యక్రమంలా చూపిస్తూ ప్రచారం చేసుకోవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన కొద్దిమందిని చూపిస్తూ ప్రచారం చేయడం కంటే, హామీలు అమలు కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న లక్షలాది ప్రజల పరిస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. సంక్షేమం, అభివృద్ధిని పక్కనపెట్టి కేవలం ప్రచార కార్యక్రమాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విధానాలపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, గ్రామ గ్రామాన ప్రజలు ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నారని హరీష్ రావు పేర్కొన్నారు.

# వీడియో జర్నలిస్ట్ దామోదర్ కుటుంబానికి బీఆర్ఎస్ ఆర్థిక సహాయం

**విధుల్లో ఉండగా గుండెపోటుతో మృతి చెందిన దామోదర్**

**కుటుంబానికి రూ.5 లక్షల సహాయం ప్రకటించిన కేటీఆర్ - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెక్కు అందజేత**



**హైదరాబాద్, 6 మార్చి**

విధుల్లో ఉండగా గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ దామోదర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం అందించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు దామోదర్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల జీడిమెట్లలో జరిగిన కార్యక్రమాన్ని కవర్ చేస్తూ దామోదర్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొనగా, విధులు నిర్వహిస్తున్న సమయంలోనే ఆయనకు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. దామోదర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కేటీఆర్ ప్రకటించారు. ఆ హామీ మేరకు ఆయన తరపున బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. దామోదర్ మరణం పట్ల పార్టీ నాయకులు మరోసారి సంతాపం వ్యక్తం చేశారు.

# హుజురాబాద్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి: పాడి కౌశిక్ రెడ్డి

**- ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక సమావేశంలో ఎమ్మెల్యే విజ్ఞప్తి**

**- పెండింగ్ పనులు, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని కోరింపు**

**- రోడ్లు, ఆసుపత్రులు, స్టేడియం, బస్టాండ్ అంశాలపై ప్రస్తావన- - మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు వినతి పత్రం**



**కరీంనగర్, 7 మార్చి**

హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వీణవంక ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి రూ.30 కోట్లు మంజూరైనప్పటికీ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని తెలిపారు. రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. అలాగే కలువల ప్రాజెక్టు నిర్మాణాన్ని రూ.18 వేల కోట్లతో పూర్తి చేస్తే రైతులకు దీర్ఘకాలికంగా సాగునీటి సమస్యలు తలెత్తవని పేర్కొంటూ వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. హుజురాబాద్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రూ.10 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచామని, సుమారు 20 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రభుత్వం మారిన తర్వాత పనులు నిలిచిపోయాయని, వాటిని వెంటనే పూర్తి చేస్తే క్రీడాకారులు, వాకర్స్‌కు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జమ్మికుంటలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్‌ల కొరత ఉందని, వెంటనే నియామకం చేపట్టాలని సూచించారు. అలాగే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీయూ సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రారంభించలేదని, దాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. కమలాపూర్‌లో రూ.1.70 కోట్లతో నిర్మాణం జరుగుతున్న బస్టాండ్‌కు మరో రూ.1.50 కోట్లు కేటాయిస్తే పూర్తిస్థాయిలో పనులు పూర్తవుతాయని తెలిపారు. సిర్సపల్లి డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వల్ల హుజురాబాద్ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంటూ ఆ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరారు. ఇల్లంతకుంట మండలంలో పోలీస్ స్టేషన్‌తో పాటు ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలని కోరుతూ కరీంనగర్ ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు వినతి పత్రం అందజేశారు.

# 99 రోజుల కార్యక్రమంపై అధికారులకు దిశానిర్దేశం

**- బాలేంల గ్రామంలో సన్నాహక సమావేశం**

**- పారిశుద్ధ్య కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం కోరిన కలెక్టర్**

**- తాగునీరు, విద్య, వైద్య దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు**



**సూర్యాపేట, మార్చి 6**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమం అమలుపై సూర్యాపేట జిల్లా బాలేంల గ్రామపంచాయతీలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు శుభ్రంగా ఉండేలా ఈ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. తాగునీరు, విద్య, వైద్య సేవలకు సంబంధించిన ప్రజల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వీటిని గరిష్టంగా 10 రోజుల్లోగా క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం, పల్లె దవాఖానా సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. పాఠశాలలను సందర్శిస్తూ 10వ తరగతి విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో కనీసం 85 శాతం మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.

# ప్రజాపాలన-పగతి ప్రణాళికను దీక్షలా అమలు చేయాలి: సీఎం

**- అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం చేరాలన్న లక్ష్యం**

**- ఉద్యోగులే ప్రభుత్వానికి కళ్లు, చెవులు అని వ్యాఖ్య**

**- ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై అభినందన సభలో ప్రసంగం**




**హైదరాబాద్, మార్చి 6**

రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికీ సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని చేపట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులంతా ఈ 99 రోజుల కార్యాచరణను ఒక దీక్షగా అమలు చేస్తే పేదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మేలు చేసిన వారవుతారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరిస్తే చివరి పేదవాడి వరకు సంక్షేమ ఫలాలు అందుతాయని సీఎం పేర్కొన్నారు. ప్రగతి ప్రణాళికలో ఒక్కరోజు నిర్లక్ష్యం కూడా పది దళిత కుటుంబాలకు న్యాయం జరగకుండా చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వానికి కళ్లు, చెవులు, బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని అన్నారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో మాదిగ ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రికి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి మాదిగల ఆత్మగౌరవ భవన్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కోసం ఎన్నో దశాబ్దాలుగా పోరాటం జరిగిందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల అనంతరం దేశంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు పరిమితంగా ఉన్నప్పటికీ ప్రభుత్వాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని సీఎం తెలిపారు. ప్రతి నెల వెయ్యి మంది ఉద్యోగులు పదవీ విరమణ చేస్తుండటంతో రిటైర్మెంట్ ప్రయోజనాల కోసం భారీ వ్యయం అవుతోందని అన్నారు. అక్రమాలను అరికట్టి ఖజానాకు ఆదాయం పెంచడంలో ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. దళిత సమాజం అభివృద్ధికి విద్యే ప్రధాన మార్గమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా రంగాన్ని ప్రక్షాళన చేసి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# టీచర్ల జీతాలపై ఆకునూరి మురళి నివేదికపై చర్చ

**- పౌర సమాజంలో విస్తృత చర్చకు దారితీసిన నివేదిక**

**- ప్రభుత్వ ఉద్యోగుల జీతాలపై భిన్నాభిప్రాయాలు**

**- సమగ్ర పరిశీలనతోనే నిర్ణయాలు అవసరమని సూచనలు**

**హైదరాబాద్, మార్చి 6**




టీచర్ల జీతాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటూ ఆకునూరి మురళి సమర్పించిన నివేదిక పౌర సమాజంలో విస్తృత చర్చకు దారితీసింది. ఈ నివేదిక వెలుగులోకి వచ్చిన తర్వాత టీచర్లకే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులందరికీ జీతాలు ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయం ప్రజల్లో కొంతమేర పెరిగిందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఏలు సకాలంలో విడుదల కావడం లేదని, కొత్త వేతన సంఘం అంశంపై కూడా స్పష్టత లేకపోవడం వల్ల ఉద్యోగుల్లో అనిశ్చితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ నివేదిక బయటకు రావడం ప్రభుత్వానికి అనుకూలంగా మారిందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి ఇది "కోతికి కొబ్బరికాయ దొరికినట్లే" అయ్యిందని కూడా విమర్శలు వినిపిస్తున్నాయి. నివేదిక నేపథ్యంలో ఉద్యోగుల వేతనాలపై మరింత చర్చ మొదలైందని పరిశీలకులు పేర్కొంటున్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, వారి బాధ్యతలు, పని భారం, సమాజానికి అందిస్తున్న సేవల ప్రాముఖ్యత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి మాత్రమే సరైన నిర్ణయాలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. ఉద్యోగుల సంక్షేమం మరియు ప్రజల ఆర్థిక పరిస్థితుల మధ్య సమతుల్యత అవసరమని కూడా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**కల్హే ర్ /నారాయణఖేడ్, మార్చి 6:**

ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షులు మైనోద్దీన్ ఖురేషి ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు రంజాన్ మాసం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉపవాసం ద్వారా మనుషుల్లో సహనం, దానం, సోదరభావం పెరుగుతాయని తెలిపారు. సమాజంలో శాంతి నెలకొనాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాహెర్ అలీ, సుబూర్, షారుఖ్ ఖాన్, మజీద్, ముంతాజ్, మెయిన్ ఖురేషి, గౌస్ చిస్తీ, సయ్యద్ యునుస్, నుమాన్, అజీమ్, సుల్తాన్ సెట్, హాశం యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శనివారం, మార్చి 7, 2026



## మాస్ పల్స్ తెలిసింది

అగ్ర హీరోలతో కలసి భారీ చిత్రాల్లో నటిస్తున్నా.. మంగళూరు సోయగం పూజాహెగ్డేకు అదృష్టం కలిసి రావడం లేదు. బాక్సాఫీస్ ఫలితాల పరంగా ఈ భామ కాస్త నిరుత్సాహంగా ఉంది. అయితే అవకాశాలపరంగా ఎలాంటి లోటులేదని, ఈ ఏడాది బ్లాక్‌బస్టర్ హిట్‌తో ముందుకొస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నది. తాజా ఇంటర్వ్యూలో కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుందీ భామ. కెరీర్ ఆరంభం నుంచి కమర్షియల్ సినిమాల్లో నటించడం వల్ల మాస్ పల్స్‌ని బాగా అర్థం చేసుకున్నానని తెలిపింది. గ్లామర్ రోల్స్ కాస్త బోర్? అనిపించినా.. తన స్క్రీన్?ప్రజెన్స్? చూసి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నానని ఈ సొగసరి చెప్పుకొచ్చింది. 'ఇప్పుడు గ్లామర్? రోల్స్?పై ఏమాత్రం మక్కువ లేదు. ప్రభావవంతమైన పాత్రలు చేస్తేనే కెరీర్?లో లాంగ్విటీ ఉంటుందనే విషయం అర్థమైంది. ఇక ఇండస్ట్రీలో పోటీ గురించి నేను అస్సలు ఆలోచించను. ప్రతిభ ఉంది కాబట్టే ఇప్పటికీ భారీ చిత్రాల్లో అవకాశాలొస్తున్నాయి. భవిష్యత్తులో నటిగా సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నా' అని పూజాహెగ్డే పేర్కొన్నది. ఈ భామ దళపతి విజయ్?తో కలిసి నటించిన 'జన నాయగన్?' చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది.

## ఎమోషనల్ లవ్ డ్రామా నిలవే



సౌమిత్ పోలాడి హీరోగా నటిస్తూ సాయి కె.వెన్నంతో కలిసి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'నిలవే'. శ్రేయాసి సేన్ కథానాయిక. రాజ్ అల్లాడ, గిరిధర్‌రావు పోలాడి, సాయి కె.వెన్నం నిర్మాతలు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉన్నది. ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 13న సినిమాను విడుదల చేయనున్నట్టు మంగళవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. ఎమోషన్స్‌తో కూడిన మ్యూజికల్ లవ్ డ్రామా ఇదని, ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా సినిమా రూపొందుతున్నదని మేకర్స్ తెలిపారు. హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, నీవన్ కుమార్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: దిలీప్ కె.కుమార్, సంగీతం: కల్యాణ్ నాయక్, నిర్మాణం: పీవోవీ ఆర్ట్స్ ప్రొడక్షన్స్.


## అవన్నీ అబద్ధాలే

తాజాగా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రంతో కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకున్నది తెలుగమ్మాయి డింపుల్ హయాతి. త్వరలో మరికొన్ని సినిమాలతో ఈ అందాలభామ సందడి చేయనున్నది. ఇదిలావుంటే.. డింపుల్ హయాతి వివాహిత అని, తన భర్త పేరు డేవిడ్ అని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఈ విషయంపై ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు డింపుల్ స్పందిస్తూ, తన పెళ్లి గురించి క్లారిటీ ఇచ్చింది. 'నాకు పెళ్లి అయ్యిందంటూ గతంలో చాలామంది రాశారు. అవన్నీ అబద్ధాలే. నేను అవివాహితను. ఇలాంటి వార్తలు నా కెరీర్‌ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. అందుకే వివరణ ఇస్తున్నా.' అని చెప్పుకొచ్చింది డింపుల్ హయాతి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ సమాధానం వైరల్ అవుతున్నది.



## స్లమ్ డాగ్‌లో విభిన్నంగా..

తమిళ అగ్రనటుడు విజయ్ సేతుపతి కథానాయకుడిగా పూరీ జగన్నాథ్ తెరకెక్కిస్తున్న విభిన్న కథాచిత్రం 'స్లమ్ డాగ్'. '33 టెంపుల్ రోడ్' అనేది ఉపశీర్షిక. పూరి కనెక్ట్స్, జెబి మోహన్? పిక్చర్స్ పతాకాలపై పూరీ జగన్నాథ్, చార్మీ కౌర్?, జెబి నారాయణరావు కొండ్రోల్లా నిర్మిస్తున్న ఈ పానిండియా చిత్రం షూటింగ్? పూర్తి చేసుకొని పోస్ట్? ప్రొడక్షన్ దశలో ఉన్నది. కన్నడ అగ్రనటుడు దునియా విజయ్? ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాకు చెందిన ఆయన ఫస్ట్?లుక్? పోస్టర్?ని మేకర్స్? విడుదల చేశారు. విభిన్నమైన గెటప్?లో కనిపిస్తున్న దునియా విజయ్?ని ఈ పోస్టర్?లో చూడొచ్చు. ఆయన ఎనర్జిటిక్? ఎక్స్?ప్రెషన్? ఆ పాత్రలోని ఇన్?టెన్సన్ని తెలియజేస్తున్నది.



ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను ఇందులో దునియా విజయ్? చేస్తున్నారని మేకర్స్? తెలిపారు. సంయుక్త మీనన్? కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో టబు కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మాజీ, వీటీవీ గణేష్?, విజయ్?కుమార్? ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, సమర్పణ: ఛార్మీ కౌర్, నిర్మాణం: పూరీ కనెక్ట్స్.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103